# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 20, అక్టోబర్ 2023 | 16 పేజీలు




## ధాన్యలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన లక్ష్మీతాయారమ్మ వారు

16వ పేజీలో...



# నీతో.. ఇక వేగలేం

## మున్సిపల్ కౌన్సిలర్ల అసమ్మతి

- మేము ప్రజా ప్రతినిధులమా.. పాలేర్లమా..?
- ఇన్ని బూతులు తిడతారా.. పనిచేస్తూ తిట్లు పడాలా...
- 22 మంది మున్సిపల్ కౌన్సిలర్ల అసమ్మతి...
- కౌన్సిలర్ల అలకకు కారణం ఏంటి.?
- కేటీఆర్‌ను కలవనున్న కౌన్సిలర్లు

కొత్తగూడెం, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:

అసలు మేం ప్రజా ప్రతినిధులమా.. పాలేర్లమా... వారు చెప్పినట్లు ఆడే ఆటబొమ్మలమా.. అంటూ కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు... ఇన్నాళ్లు భరించాం.. ఇక ఓపిక నశించింది.. ఎదిరించే రోజు వచ్చేసింది... తిరగబడాల్సిందే.. లేకపోతే తమ ఉనికినే కోల్పోతామనుకున్నారో ఏమో కానీ మున్సిపాలిటీలోని 22 మంది కౌన్సిలర్లు, కొంతమంది కౌన్సిలర్ల భర్తలు 'వనమా' పై అసమ్మతి వర్గం తయారైంది.. పనులు చేయరు... బూతులు తిడతారా... బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఫైర్ అయ్యారు.. ఎమ్మెల్యే వనమా ప్రచారానికి దూరమవుతున్నట్లు తెలుస్తోంది. సమస్యలు

2వ పేజీలో...

## ఇక్కడి ప్రజల అభివృద్ధి, సంక్షేమం

# బాధ్యత నాదే..

2 లో..



## మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఇక్కడ ప్రజల అభివృద్ధి, సంక్షేమం నా బాధ్యత అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం ఖమ్మం కార్పొరేషన్ 24వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి పువ్వాడ పాల్గొని, మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలు చెప్పే ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం, చెప్పింది చేసి చూపించిన ప్రభుత్వం అని అన్నారు. ఇక్కడ ఒక కార్పొరేటర్ కేవలం తమ స్వార్థం కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం



జరిగింది. పోతే పోని, పోయింది వ్యక్తి మాత్రమే, పార్టీ నాయకులు, కార్యకర్తలు మనతోనే ఉన్నారని వెల్లడించారు. ప్రజలకు అన్ని తెలుసని, ప్రజలు ఎవరితో ఉండాలని, ఎవరు అభివృద్ధి చేస్తారు, ఇప్పటి వరకు ఎవరు అభివృద్ధి చేశారో అన్ని తెలుసు అని వ్యాఖ్యానించారు. ఖమ్మం నగరంలో



# మైనర్ బాలికపై.. అత్యాచారయత్నం?

## నిందితుడు అధికార పార్టీకి చెందిన వ్యక్తి కావడంతోనే ఈ దుశ్చర్య : సీపీఎం, ఐద్వా

## వెంటనే ఫోక్సో కేసు నమోదు చేయాలి : కాంగ్రెస్

## నిందితుడికి పార్టీలో ఏ పదవీ లేదు

## పార్టీపై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలి : బీఆర్ఎస్

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో రామాలయానికి సమీపంలో గల ఓ ప్రైవేటు లాడ్జిలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఓ మైనర్ బాలికపై అత్యాచారయత్నం చేయబోతుండగా సదరు బాలిక తల్లిదండ్రులకు తెలిసిన వారు సమాచారం అందించడంతో తల్లిదండ్రులు లాడ్జి వద్దకు చేరుకుని నిందితుడికి దేహశుద్ధి చేసి స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించారన్న వార్త గురువారం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. దీంతో పోలీసు స్టేషన్‌కు చేరుకున్న సీపీయం నాయకులు, ఐద్వా నాయకురాళ్ళు అధికార మదంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తి ఇంతటి దుశ్చర్యకు పాల్పడ్డాడని, వెంటనే అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు అధికార పార్టీ

2వ పేజీలో...

## బీఆర్ఎస్‌లో చేరిన జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ పార్థసారథిరెడ్డి
- అందరూ కలిసి కట్టుగా పనిచేసి మెచ్చని గెలిపించాలి: ఎంపీ నామా

2వ పేజీలో...



## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు బాధ్యతగా పనిచేయాలి : ఎస్పీ

16 లో..



## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

### ఎన్నికల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

### మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులకు పీవో, ఏపీవోల విధులపై శిక్షణ

ఖమ్మం, అక్టోబర్ 19, ప్రభాతవార్త :

అధికారులు ఎన్నికల విధులు పట్ల పూర్తి అవగాహన కలిగి, సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మధిర, పాలేరు నియోజకవర్గాల మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులకు పీవో, ఏపీవోల విధులపై చేపట్టిన శిక్షణ, అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.



16వ పేజీలో...

# నీతో ఇక వేగలేం

**(మొదటి పేజీ తరువాయి..)**

పరిష్కరిం చకపోగా తిట్టడేంది... వీలైతే రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలుస్తాం.. ఈ మేరకు 22 మంది కౌన్సిలర్లు నిర్ణయం తీసుకున్నారు. కౌన్సిలర్ బీమా శ్రీవల్లి – బీమా శ్రీధర్, మరో కౌన్సిలర్ భర్త కంభంపాటి దుర్గాప్రసాద్, మరో నాయకుడు యూసుఫ్, బీఆర్ఎస్ కౌన్సిలర్లతో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తే తాము లోపల ఉండగానే ఎమ్మెల్యే తనయుడు బండ బూతులు తిట్టడం వల్లనే తాము ఈ బహిష్కరణ నిర్ణయం తీసుకున్నామని కౌన్సిలర్ల భర్తలు , కౌన్సిలర్లు వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన వనమా రాఘవేందర్‌రెడ్డి పెత్తనం ఎక్కువై పోయిందని బీమా శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు మా ఎన్నికలు, రేపు కౌన్సిలర్ల ఎన్నికల్లో నేను బీ ఫాం ఇచ్చేది నేను అంటూ తిట్టారని యూసుఫ్ చెప్తున్నారు. ఈ విషయంపై మంత్రి కేటీఆర్‌ను కలిసి తమ సమస్యను విన్నవించుకున్నట్లు తెలుస్తోంది.

**– కౌన్సిలర్ల అలకకు కారణం ఏంటి.?**

ఎప్పుడు ఎమ్మెల్యేను అంటి పెట్టుకొని, ఆయన చుట్టూ ప్రదక్షిణలు చేసే కౌన్సిలర్లు సడన్‌గా అలగడానికి కారణాలు ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పార్టీలో ఉన్నన్ని రోజుల్లో ఎప్పుడూ వీరికి అవమానం జరగలేదా.. ఇప్పుడే కొత్తగా అవమానం జరిగిందా... లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని రోజులు స్తబ్దుగా ఉండి ఒక్కసారిగా కౌన్సిలర్లు అసమ్మతిగా మారడానికి బలమైన కారణం ఏదో ఒకటి ఉండే ఉంటుందని, అయితే ప్రస్తుతం ఎమ్మెల్యే ఎన్నికలు జరగనున్నందున ఏదో ఒక బలమైన కారణం వల్లనే వీరంతా ఇలా తిరగబడినట్లు తెలుస్తోంది.

ఎన్నికల ప్రచారంలో భాగంగా తాము పనిచేసిన దానికి తగిన ప్రతిఫలం ఉండాలని, లేకపోతే తాము ప్రచారానికి రామని వారు తెగేసి చెప్పినట్లు సమాచారం. అయితే ఇంత మంది కౌన్సిలర్లు ఒకేసారి మూకుమ్మడిగా అసమ్మతిగా మారితే పార్టీకి ఇబ్బంది ఉంటుందని భావించి వారందరినీ బుజ్జగించేందుకు 'వనమా' చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# మైనర్ బాలికపై అత్యాచారయత్నం ..?

**(మొదటి పేజీ తరువాయి..)**

పెద్దల ఒత్తిళ్ళకు, బెదిరింపులకు లొంగకుండా సదరు బాలికకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బుడగం శ్రీనివాస్ మాట్లాడుతూ .. బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు అయిన నిందితుడిపై తక్షణమే పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**-నిందితుడికి పార్టీలో ఏ పదవీ లేదు.. బీఆర్ఎస్**

మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తి బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు అని ఇతర పార్టీ నాయకులు చెప్పడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని, ఇతనికి బీఆర్ఎస్ పార్టీలో ఏ విధమైన పార్టీ పదవులు లేవని గ్రహించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరికెల్లా తిరుపతిరావు అన్నారు. అదేవిధంగా ఏ పార్టీలో ఉన్న వ్యక్తి తప్పు చేసిన దాని ఖండించాల్సిన బాధ్యత ప్రతి పార్టీపై, ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. తప్పు చేసిన వ్యక్తి, ఏ పార్టీ అయినా చట్ట పరమైన చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనుకంజ వేయరని, తప్పు చేసిన అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ పార్టీగా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒకవేళ మా పార్టీ సభ్యులు మహిళలపై ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వెంటనే వారిని కఠినంగా శిక్షించే విధంగా మేమే ముందుంటామని అన్నారు. అదేవిధంగా నేటి నుండి నిందితుడికి బీఆర్ఎస్ పార్టీకు ఏ విధమైన సంబంధం లేదని, ఈ విషయంలో కొన్ని ప్రతిపక్ష పార్టీలు తమ మీద బురద చల్లడానికి ప్రయత్నించడాన్ని తాము ఖండిస్తున్నామని అన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి

**చంద్రుగొండ, అక్టోబర్ 19 – ప్రభాతవార్త:**

మండల ప్రజలు ఊహించినట్లుగానే మండల కాంగ్రెస్ జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి గురువారం చంద్రుగొండలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభలో రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధి రెడ్డి, ఎంపీ నామా నాగేశ్వరరావు ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు సమక్షంలో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చ మాట్లాడుతూ... గత ఎన్నికల్లో తన గెలుపు కోసం వెంకటరెడిడిన రాత్రివగలు తేడా లేకుండా అహర్నిశలు కష్టపడి గెలిపించారని, అశ్వారావుపేట నియోజకవర్గం అభివృద్ధి దృష్ట్యా అధికార పార్టీలో నేను చేరిన కానీ ఆయన మాత్రం కాంగ్రెస్‌లోనే ఉన్నారని, నన్ను ఎంతో గౌరవించే వారని, పార్టీలు వేరైనా అధికార పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి తను తమతో నడుస్తానని అంటూ కోరినట్లు తెలిపారు. అదే విషయం పెద్దలు రాజ్యసభ సభ్యులు పార్ధసారధి రెడ్డి, ఎంపీ నామా నాగేశ్వరరావు వారి సమక్షంలో పార్టీలో చేరేలాగా కార్యాచరణ చేస్తామన్నారు. ఈనాడు వెంకటరెడ్డి టీఆర్ఎస్‌లో చేరడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎంపీ పార్ధసారధి రెడ్డి మాట్లాడుతూ... వెంకటరెడ్డిని పొగడ్తలతో ముంచెత్తారు. రాజ్యసభ సభ్యుడైన నాకు రాజకీయ అనుభవం తక్కువ ఉన్న నాకున్న అనుభవంతో ఒకే ఒక్కసారి వెంకటరెడ్డితో మాట్లాడానని, ఆయన మాటలు విన్న తర్వాత ఇప్పుడు సమాజంలో ఇలాంటి నాయకులు కూడా ఉంటారా అనుకున్నానని, ఆయన మాట్లాడిన మాటలు నేను ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నానన్నారు. ఎవరైనా పార్టీలో ఇంకా ఏదైనా ఇస్తారా అంటూ ఆశిస్తు ఉంటారని, ఆయన మాత్రం నాలుగు దశాబ్దాల రాజకీయ తన జీవితంలో ఎన్నో కోల్పోయారని, ఆఖరికి ఉండటానికి ఇల్లు కూడా లేదని తెలిసి బాధపడుతున్నామన్నారు. ఈ సమావేశం ద్వారా చంద్రుగొండలో జరుగుతున్న బహిరంగ సభకు వచ్చిన



నాకు సభలో 70 శాతం పైగా మహిళ మణులు, అక్కా చెల్లెలు చూస్తుంటే వెంకటరెడ్డికి ఇంత బలగం ఉందా ఈ బలగం రేపు మా బలగానికి తోడైతే ఎమ్మెల్యే మెచ్చ గెలుపు ఖాయమని అన్నారు. ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ... వెంకటరెడ్డి పార్టీలో చేరడం శుభసూచకం వచ్చే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి మెచ్చ నాగేశ్వరరావు గత మెజార్టీ కంటే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పెన్షన్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాల ద్వారా ప్రజలను ఆదుకుంటున్న ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. అనంతరం జెడ్పీటీసీ వెంకటరెడ్డి మాట్లాడుతూ... తనను పార్టీలోకి ఆహ్వానించిన నాయకులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అందరితో కలిసి కట్టుగా పనిచేసి ఎమ్మెల్యేను అత్యధిక మెజార్టీతో గెలిపించి తీరుతామని అన్నారు. ముఖ్యంగా గత 40 ఏళ్ల కాంగ్రెస్ వెంకటరెడ్డిగా ఉన్న నేను పార్టీ మారడానికి కారణం ఆనాడు కాంగ్రెస్ వేరు... ఈ నాటి కాంగ్రెస్ వేరు అన్నారు. పార్టీలో క్రమశిక్షణ చర్యల్లో భాగంగా అధిష్ఠానం దృష్టిలో పెట్టిన ఎలాంటి స్పందన లేకపోవడం పరాయి పార్టీల నుంచి వచ్చిన వారిని ప్రోత్సహించడం జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, ఎంపీలు నామా నాగేశ్వరరావు, పార్ధసారధి రెడ్డిల నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దారా బాబు, ఏడుకొండలు, పైడి వెంకటేశ్వరరావు, దండాకుల రాజేష్, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# దయాకర్‌రావుకు ప్రజలు విశ్రాంతి ఇవ్వాలి

## నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి

**తొర్రూరు రూరల్, అక్టోబర్19, ప్రభాతవార్త**

రాష్ట్రంలో సిఎం కేసిఆర్, పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి దయాకర్‌రావులు తొమ్మిదేళ్లుగా దోచుకుంటున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలు వారికి విశ్రాంతి ఇవ్వాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. గడపగడపకు కాంగ్రెస్.. పల్లెపల్లెకు జానమ్మ కార్యక్రమంలో భాగంగా గురువారం తొర్రూరు మండలంలోని మాటేడు, చర్లపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో మంత్రి దయాకర్‌రావు ఈ ఒక్కసారి గెలిపించండి మరోసారి ఓట్లు అడుగనని ప్రజల ఓట్లు వేయించుకొని పబ్బం గడుపుతున్నాడని విమర్శించారు. కేసిఆర్ కుటుంబం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుమీద లక్షల కోట్ల అవినీతికి పాల్పడిందన్నారు. పాలకుర్తిలో మంత్రి దయాకర్‌రావు మిషన్ భగీరథ పేరుతో నాణ్యతలేమి పనులు చేయించి వేలకోట్ల రూపాయలు తన ఖజానాలో వేసుకున్నాడని ఆరోపించారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి దోచుకోవడమే సరిపోతుందని ప్రజలకు చేసిందేమి లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్‌స్థాయి నుండి సైనికుల్లా పనిచేసి పార్టీని విజయతీరాలకు చేర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్, మండల అధ్యక్షుడు సంతోష్‌కుమార్, మేకల కుమార్, పిసిసి మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వర్‌రావు, వెంగళ్‌రావు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రశాంతి, ముద్దం విక్రమ్‌రెడ్డి, సోమ రాజశేఖర్, మహేష్, రమేష్, రాజేందర్, ఇస్సారి, నర్సింహారెడ్డి, బొల్లం రాములు, నవీన్, మధు, రాంబాబు పాల్గొన్నారు.

# ఇక్కడ ప్రజల అభివృద్ధి, సంక్షేమం నాదే బాధ్యత

**(మొదటి పేజీ తరువాయి..)**

బాధ్యత నాదే అని, మళ్ళీ నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్ నాయకుడు రెహామాన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్‌లు మక్బూల్, దాదే అమృతమ్మ, నాయకుడు పిల్లి విజయ్‌పాల్, డివిజన్ ప్రెస్ ప్రెసిడెంట్ సూరపనేని శేషగిరి బాబు, యూత్ అధ్యక్షుడు పేశెట్టి మనోహర్, మైనార్టీ నాయకుడు తాజ్‌ఉద్దీన్, యూత్ సెక్రటరీ అనిల్, యూత్ వైస్ ప్రెసిడెంట్ అస్లాం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కడారి వెంకన్న, ఎస్సీ సెల్ సెక్రటరీ చందు, నాయి బ్రాహ్మణ సంఘం వైస్ ప్రెసిడెంట్ గాద శీను, డివిజన్ బీసీ సెల్ సెక్రటరీ రేగళ్ల నాగరాజు, డివిజన్ మహిళా అధ్యక్ష, కార్యదర్శులు రామలక్ష్మి, నాగలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ కవిత, మైనార్టీ సెక్రటరీ అమీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నంగా బతుకమ్మ సంబరాలు

**ప్రభాతవార్త ఖమ్మం అక్టోబర్ 19 :**



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలు ఆనందోత్సాహాలతో వినూత్నంగా సంబరాలు జరుపుకుంటున్నారు. ఎంగిలిపువ్వుతో ప్రారంభమైన బతుకమ్మ సద్దుల బతుకమ్మతో ముగుస్తున్న నేపథ్యంలో గురువారం మహిళలు చిన్నారులు ఆడిపాడి సందడి చేశారు. వివిధ శాఖల పురుష, మహిళా ఉద్యోగులు బతుకమ్మ వేడుకలో పాల్గొని కోలాట నృత్యాలు సైతం చేశారు. ఆయా శాఖల ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మని పేర్చి ఆటలాడుతూ నిర్వహించిన ఈ వేడుకలు అంబరాన్నంటాయి. దసరా సెలవులు కావడంతో చిన్నారులు సైతం బతుకమ్మ సంబరాలలో మునిగిపోయారు. మహిళలు ప్రకృతి సౌంద ర్యాన్ని అద్భుతమైన పూలతో కీర్తిస్తు సాంప్రదాయంగా జరుపుకున్నారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకల్లో ప్రతిరోజు పూలను పేర్చి బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. టిఎన్‌జివో కాలనీలోని ఆలయం ప్రాగంణంలో ఆయా ప్రాంతాలనుండి తరలివచ్చిన మహిళలు కనులవిందుగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఏలూరి శ్రీనివాసరావు, పద్మజారాణి, నిర్వాహకులు పోలవరపు వీరాంజనేయులు, కోలా రాంబాబు, దుర్గా ప్రసాద్, సముద్రాల శ్రీనివాస్, జ్వాల, నిరంజన్, వెంకటేశ్వర్లు, టిఎస్ఎన్ మూర్తి, రాసాల వెంకట్, నాగేశ్వరరావు, ముత్తయ్య, బాలాజీ, కల్లూరి శ్రీనివాస్, రాయల మురళి, శేషయ్య మహిళా ఉద్యోగినులు రాధ, కవిత, గీత, వెంకటనర్సమ్మ, మృదుల, చిట్టెమ్మ, మాధవి, కీర్తి, ఝాన్సీ, సునీత, రమ, పుష్ప, శిరీష పాల్గొన్నారు.

# అన్నపూర్ణదేవి అవతారంలో దుర్గామాత

## మహా అన్నదాన కార్యక్రమం

**నెల్లికుదురు, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని రంగనాయకస్వామి ఆలయ ఆవరణంలో మండల కేంద్రానికి చెందిన జడ్ కెటగిరి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రోత్సవాల్లో బాగంగా 5వ రోజు దుర్గామత అన్నపూర్ణ అవతారంలో భక్తులకు దర్శనమివ్వగా,దుర్గామాత విగ్రహ అవరణలో భక్తులు వల్లపు రాధకృష్ణ లక్ష్మిదంపతులు అందచేసిన మహాన్నదాన కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడి,ఎంపిటిసి వెన్నాకుల వాణిశ్రీనివాస్‌లు యూత్ సభ్యులతోపాటు పలువురు భక్తులతో కలిసి మహాన్నధాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి సంతోష్‌కుమార్,వల్లపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# దసరా పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

**తొర్రూరు రూరల్, అక్టోబర్19, ప్రభాతవార్త**

తెలం గాణ రాష్ట్రంలో దసరా పండుగ ఉత్స వాలు అత్యంత వైభవంగా జరుగు తాయని అందులో భాగంగా తొర్రూరు మండల ప్రజ లు ప్రశాంతంగా పండుగ సంబరాలు చేసుకోవాలని డిఎస్పి వెంకటేశ్వరబాబు అన్నారు. గురువారం మండలంలోని గుర్తూరు గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. రాబోయే ఎన్నికల్లో అన్నిపార్టీల నాయకులు చట్టానికి లోబడి లా అండ్ ఆర్డర్‌కు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ప్రముఖ పిల్లల వైద్యుడు కె.వి.తో తుమ్మల టీ ముచ్చట్లు

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త

పట్టణంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్‌పార్టీలో చేరిన తరువాత పట్టణంలో విస్తృతంగా పర్యటిస్తూ పాత మిత్రులను, అనుచరులను కార్యకర్తలను, మేధా వులను, న్యాయవాదులను,. వ్యాపారులను, వైద్యులను, ముస్లిం మత పెద్దలను కలుసుకుంటున్నారు. ఇటీవల ఆయన ఎక్కువగా టీ ముచ్చట్లతో ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో గురువారం రావర్తి నగర్‌లో ఉంటున్న ప్రముఖ పిల్లల వైద్యుడు, తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకుడు,బిసి ఎస్‌సి,ఎస్టీ, మైనార్టీ, ప్రజాసంఘాల సంఘం జిల్లా చైర్మన్ డాక్టర్ కె.వి





కృష్ణారావు స్వగృహంలో ఉదయం టీ సమయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అనేక విషయాలు వారి మధ్య చర్చకు వచ్చినట్లు తెలిసింది. డాక్టర్ కె.వి.కృష్ణారావు తెలంగాణ ఉద్యమ సమయంలో జాగృతి పేరుతోను, డాక్టర్ల ఫోరం తరపున ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన అంశం ఈ చర్చల్లో తుమ్మల ప్రస్తావించినట్లు తెలిసింది. తెలంగాణ వచ్చిన అనంతరం కెసిఆర్ వైఖరి పట్ల డాక్టర్ కృష్ణారావు అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. అంతేకాకుండా డాక్టర్ కృష్ణారావు ఆధ్వర్యంలో జిల్లా నుంచి అనేకమంది రాష్ట్రస్థాయిలో నిర్వహించిన అనేక ఉద్యమ కార్యక్రమాలకు హాజరైన అంశం ప్రస్తావనలో వచ్చింది. తెలంగాణ ఉద్యమకారులు అనేక మంది ఉద్యమ సమయంలో అనేక కష్టనష్టాలు ఎదుర్కొన్నారని,వారికి ఈ ప్రభుత్వంలో గుర్తింపు దక్కలేదని డాక్టర్ కె.వి ప్రస్తావించినట్లు తెలిసింది. జిల్లా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అనేక సంఘటనలపై పోరాటాలు నిర్వహించిన అంశాలను గుర్తుకు తెచ్చినట్లు తెలిసింది. ఉద్యమకారులను ఇతర రాష్ట్రాల్లో అక్కడ ప్రభుత్వాలు గుర్తించినట్లు ఇక్కడ ప్రభుత్వం గుర్తించాలని, వీరికి ప్రభుత్వ సంక్షేమ, పథకాల్లో వాటా దక్కాల్సి ఉందన్నారు. అలాగే అనేకంగా ఉన్న నామినేటెడ్ పోస్టుల్లో వీరిని నియమించాలని తమ సంఘం అనేక సార్లు ప్రభుత్వ పెద్దలకు విన్నవించినా ఫలితం దక్కలేదని డాక్టర్ కె.వి. ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీన ప్రతి తెలంగాణా ఉద్యమకారుడికి 250 గజాల స్థలం, గుర్తింపు ఇస్తానని మేనిఫెస్టోలో పెట్టిందని, ఏ ఇతర రాజకీయ పార్టీ ఉద్యమకారుల పట్ల వైఖరిని వెల్లడించలేదన్నారు. ఉద్యమకారులకు పదివేల కోట్లతో సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని , పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. తెలంగాణా ఇచ్చింది సోనియాగాంధీ, తెలంగాణ ఉద్యమకారులను గుర్తిస్తానన్నది సోనియాగాంధీ కనుక, తామంతా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీకి మద్దతుగా నిలిచి అండగా ఉంటామని డాక్టర్ కె.వి కృష్ణారావు హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ కార్యక్రమం తుమ్మల నాగేశ్వరరావు వెంట టీమ్ సభ్యులు రాగా డాక్టర్ కె.వి కృష్ణారావు ఇంటికి దాదాపు 150 మంది ఆయన అనుచరులు వచ్చారు. వీరందరిని తుమ్మల యోగాక్షేమాలు అడిగారు. తను కూడా బిఆర్ఎస్ పెద్దల వైఖరికే విసిగి పోయానని, పార్టీ ఎందుకు మారాల్సి వచ్చిందో ప్రస్తావించినట్లు తెలిసింది. తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా డాక్టర్ కె.వి.కి కోరగా అందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది.

# గ్రామస్తుల రాకతో ఉడాయించిన దొంగలు

## -దొంగలు వదిలి వెళ్ళిన కారు, సెల్‌ఫోన్ స్వాధీనం

నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

మూటాపురం గ్రామం వద్ద గల ఎత్తిపోతల పథకం దగ్గర బుధవారం రాత్రి కొందరు గుర్తు తెలియని దొంగలు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఓపెన్ చేసి కాపర్‌వైరు ఎత్తుకు వెళ్ళేందుకు ప్రయత్నించగా గ్రామస్తులు కేకలు వేసుకుంటూ రావడంతో దొంగలు వరుగులు తీస్తూ ఉడాయించారు. ఇటీవల మూటాపురం గ్రామం, దాని పరిసరాల గ్రామాలలో గుర్తు తెలియని దొంగలు రాత్రి వేళల్లో పొలాలలోని కరెంట్ మోటార్‌లను చోరీకి పాల్పడుతున్న విషయం విధితమే. ఎత్తిపోతల పథకం దగ్గర గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లోని కాపర్‌వైరును ఎత్తుకు పోయేందుకు కొందరు దొంగలు కారులో వచ్చి టార్చిలైట్‌ల సహాయంతో ప్రయత్నాలు చేస్తుండగా గమనించిన రైతు ఒకరు ఈ విషయంను గ్రామంలోని రైతులకు సమాచారం ఇవ్వడంతో గ్రామస్తులు కేకలు వేస్తూ రావడంతో దొంగలు పరారైనారు. ఈ చోరీ కోసం గుర్తు తెలియని దొంగలు తమ వెంట తీసుకు వచ్చిన కారు (నెంబర్ టిఎస్07జిజె4023)ను, సెల్‌ఫోన్‌ను అక్కడే వదిలి పరారైనారు. గ్రామస్తులు వాటిని స్వాధీనం చేసుకుని పోలీసులకు సమాచారం అందచేసారు. ఈ విషయం తెలుసుకున్న కూసుమంచి సిఐ జితేందర్‌రెడ్డి, నేలకొండపల్లి ఎస్సై బి.సతీష్ తన సిబ్బందితో గురువారం ఉదయం సంఘటనా స్థలంకు చేరుకుని జరిగిన ఘటన పై విచారణ జరిపారు. గ్రామస్తుల నుంచి ఆయన వివరాలు సేకరించారు. గుర్తు తెలియని దొంగలు వదిలి



వెళ్ళిన కారును, సెల్‌ఫోన్‌ను ఇతర సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కూసుమంచి సిఐ జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాత్రి వేళల్లో గ్రామస్తులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమాచారం తెల్సిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన చెప్పారు.

# విచ్చలవిడిగా బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు

## ఎన్నికల నిబంధనలను పట్టించుకోని ఎక్సైజ్ శాఖ

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :

రాష్ట్రంలో నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల తేదీని ప్రకటించడంతో అప్పటి నుండి రాష్ట్రంలో ఎన్నికల నిబంధనలు అమల్లోకి వచ్చాయి. ఎన్నికల నిబంధనల ప్రకారం అక్రమ మద్యం నగదు వస్తువులు ఎక్కువ మొత్తంలో తరలిస్తే వెంటనే కేసు నమోదు చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారులు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. కానీ తిరుమలాయపాలెం మండలంలో బెల్ట్ షాపులలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఎక్సైజ్ పోలీసులు పట్టించుకోకపోవడం శోచనీయం. మండలంలోని పిండిప్రోలు, తిరుమలాయపాలెం, దమ్మాయిగూడెం గ్రామాల్లో ప్రభుత్వం కేటాయించిన 5వైన్ షాపులు ఉండగా మూడు కౌంటర్‌లలో మద్యం విక్రయాలు చేపడుతున్నారు. మండలంలో 40గ్రామ పంచాయతీలు శివారు గ్రామాలు కలిపి 76గ్రామాలు ఉండగా 3కౌంటర్లలో 5షాపులు పెట్టి మద్యం విక్రయాలు చేయటం కరెక్ట్ పద్ధతి కాదని ఎక్సైజ్ అధికారులు వెంటనే కాకరవాయి, సుబ్లేడు, మాదిరిపురం, బచ్చోడు గ్రామాల్లో మిగతా వైన్ షాపులను మంజూరు చేయాలని ప్రజలు కోరుతు న్నారని



తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందన గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, జిల్లా ఎక్సైజ్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మహిళలు, ప్రజలు కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు

## రూ. 70 వేలు నగదు సీజ్

పెనుబల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ఎన్నికల కోడ్‌లో భాగంగా పెనుబల్లి మండలంలోని ఆంధ్రా సరిహద్దులో గల ముత్తగూడెం వద్ద ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్‌పోస్టు వద్ద గురువారం విజయవాడ నుంచి భద్రాచలం వెళుతున్న కారును ఆపి తనిఖీ చేయగా కారులో ఉన్న బోళ్ళ రాజేష్ అనే వ్యక్తి నగదుకు సంబంధించి,సరైన పత్రాలు చూపించని కారణంగా రూ. 70 వేల నగదును సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.


## సిపిఎం సీనియర్ సభ్యులు నాగేశ్వరరావు మృతి



బోనకల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ సభ్యులు కొండ నాగేశ్వరరావు అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందారు. సిపిఎం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఆయన పాల్గొనే వారు. ఆయన భౌతికకాయంపై సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కొంగర వెంకట నారాయణ అరుణపతాకం కప్పి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బంధం వెంకట రామ్యం, సెక్రటరి కొరవి, మండల కమిటీ సభ్యులు పి.వి.అప్పారావు, పార్టీ సానుభూతిపరులు పాల్గొని నివాళ్లర్పించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

సుర్దేపల్లి గ్రామం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాశిమళ్ళ సంజయ్ (45) అనే వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం లోని బంద లక్ష్మీపురంకు చెందిన కాశిమళ్ళ సంజయ్ నేలకొండపల్లికి వచ్చి తిరిగి మోటార్ సైకిల్ పై స్వగ్రామం వెళ్తుండగా సుర్దేపల్లి గ్రామం వద్ద ఆగివున్న ట్రాక్టర్ ట్రక్కును వేగంగా వెళ్ళి బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు చెప్పారు. మృతుడు కాశిమళ్ళ సంజయ్ లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నట్లు వారు చెప్పారు. నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల ఉక్కుపాదం

మరిపెడ, అక్టోబర్19, ప్రభాతవార్త

గత వారం రోజుల నుండి గుడుంబా స్థావరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. బాల్యతండా గ్రామపంచాయతీలో గురువారం మరిపెడ పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 1500లీటర్ల బెల్లం పానకాన్ని దోషం చేసి, 100కేజీల నల్లబెల్లం, 20కేజీల పటిక, 20లీటర్ల గుడుంబాను స్వాదీనపర్చుకొని అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేశారు. సిఐ మాట్లాడుతూ.. నిషేదిత వ్యాపారాలు ఎవరు చేసిన ఎంతటి వారినైనా సహించేది లేదన్నారు. చట్టం దృష్టిలో అందరు సమానులే అన్నారు. మీ ప్రాంతాలలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అట్టి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ దాడుల్లో మరిపెడ ఎస్సైలు పవన్‌కుమార్, ఎన్.జీనత్‌కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన మహాలక్ష్మిఅమ్మవారు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సమీపంలో ఉన్న బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి అమ్మవారి మండపంలో అమ్మవారు ఐదవ రోజు గురువారం ధాన్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి మండప కమిటీ ఏర్పాటు చేసిన మండప డెకరేషన్, అమ్మవారిని కూర్చోబెట్టడానికి ఏర్పాటు చేసిన ఉయ్యాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాగా అర్చకస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపంలో మహిళా భక్తులకు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవకమిటీ సభ్యులుగా రామా, అశోక్, అరుణ్, రామకృష్ణ, అనిల్, దత్తు, సత్తి, లక్ష్మణ్, సాయి గణేష్, చరణ్ సాయి, చెన్నై చంటి, మణి తదితరులు వ్యవహరించారు.

## అమ్మవార్ల వద్ద ప్రత్యేక పూజలు చేసిన రేగా

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండలంలోని సారపాక గ్రామపంచాయతీలో ముత్యాలమ్మ పేట, గాంధీనగర్, నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం గ్రామపంచాయతీలలో శ్రీ కనకదుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొని, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలిత అర్చకులు సకల మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించిందని అన్నారు. జిల్లా, నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## శ్రీశ్రీలలితాంబ అలంకరణలో అమ్మవారు దర్శనం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా లక్ష్మీనగరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీకనకదుర్గమ్మ అమ్మవారు ఐదవ రోజు గురువారం లలితాంబ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా ఆలయ అర్చకుడు రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో ఐదవ రోజు అమ్మవారు ధాన్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అష్టోత్తర శతనామావళి కుంకుమార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దుమ్ముగూడెంలోని శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయంలో నడికుడి వద్ద శ్రీకాళికా మాత దేవాలయంలో ములకపాడులోని మండపంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఒక్క ఛాన్స్ ఇవ్వండి అభివృద్ధి ఏంటో చూపిస్తాం

**-భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను గెలిపించండి**

**-ఎమ్మెల్సీ తాత మధు, డా.తెల్లం వెంకట్రావు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి నియోజకవర్గ ప్రజలు ఒక్క ఛాన్స్ ఇస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తామని ఎమ్మెల్సీ తాత మధు, బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావులు అన్నారు. దుమ్ముగూడెం మండలం మహాదేవపురం గ్రామం వద్ద దుమ్ముగూడెం మండలం పాస్టర్స్ ఐక్య వేదిక సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో పాస్టర్స్ ఐక్య వేదిక బీఆర్ఎస్ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావుకు మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆ సమావేశానికి ఎమ్మెల్సీ తాత మధు, డా.తెల్లం వెంకట్రావులు హాజరయ్యారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో తాత మధు మాట్లాడుతూ .. భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని, భద్రాచలం నుండి ఒక్క ఛాన్స్ బీఆర్ఎస్ పార్టీకి ఈ నియోజకవర్గ ప్రజలు ఇస్తే అభివృద్ధి బాటలో పయనించేలా చర్యలు చేపడతామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మభ్యపెట్టేందుకు అమలుకు సాధ్యం కానీ హామీలను గుప్పిస్తున్నారని ఆ పార్టీ అధికారంలో ఉన్న పక్కనే ఉన్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో అభివృద్ధి లేక సంక్షేమ పథకాలు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను మెచ్చుకుంటున్నారని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబపాలన పార్టీగా కాంగ్రెస్ జాతీయ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నుండి కేంద్రంలో కుటుంబ పార్టీగా ఉన్న కాంగ్రెస్ పార్టీనే అధికారాన్ని చేజిక్కించుకుని కుటుంబపాలన సాగిస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో భారతదేశంలో మిగతా రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా నిలిచిందని, గతంలో పాలకుల నిర్వాకం వల్ల తెలంగాణ రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు వలసలు ఉండేవని, ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ అవలంబిస్తున్న విధానం వల్ల ఇతర రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి వలసలు పెరిగాయని, ఐటీ రంగంలో పెనుమార్పులు చోటుచేసుకుని హైదరాబాద్ నగరం ప్రపంచంతో పోటీ పడుతుందని ఆయన గుర్తుచేశారు. రాహుల్‌గాంధీ వరంగల్ పర్యటనలో పోడు భూములకు పట్టాలు ఇస్తామని ప్రజలకు హామీలు ఇవ్వటాన్ని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇచ్చిన సంగతి కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్చిపోయి ఉంటారని ఆయన గుర్తుచేశారు. స్థానికంగా పుట్టి పెరిగిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావును వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని పాస్టర్ల ఐక్య వేదిక బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపడం ఆనందించదగ్గ విషయమని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాలను కలుపుకుంటూ అందరికి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు అందించడంలో ముందుకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ వచ్చే ఎన్నికల కోసం పెట్టిన మ్యానిఫెస్టోలో పేద కుటుంబంలో మరణం సంభవిస్తే రూ.5లక్షల భీమాను ఇస్తామని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పేదవాడి కుటుంబానికి ఎంతో మేలు చేసే విధంగా ఉందని ఆయన తెలిపారు. గతంలో రూ.80లుగా పెన్షన్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.200లు ఇచ్చారని, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పెన్షన్‌లు భారీగా పెంచిందని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అధికారం ఇస్తే ప్రస్తుతం ఉన్న పెన్షన్‌లను రూ.5వేలకు పెంచుతూ పోతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. గోదావరి నది పక్కనే ఉన్న ఈ ప్రాంత ప్రజలకు తాగు నీటి కష్టాలు ఉండేవని, కేసీఆర్ ఆలోచన వల్ల ప్రస్తుతం ఇంటింటికి తాగునీరు అందుతుందని ఆయన గుర్తుచేశారు. వచ్చే ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, ఎంపీపీ రేసు లక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎం.డి.జానిపాషా, దామెర్ల శ్రీనివాస్, మోత్కూరి శ్రీకాంత్, కొత్త మల్లేష్, తునికి కామేష్, స్థానిక సర్పంచ్ సుమిత్ర, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీమహాచండీ దేవీగా దర్శనమిచ్చిన అమ్మవారు

**సారపాక, ప్రభాతవార్త:**

సాకేతపురి వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో అష్టాదశ 18వ శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని గురువారం శ్రీ మహా చండీదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారి మండపం వద్ద సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. సుమారుగా 50 మంది మాతలు కుంకుమ పూజలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. అన్న ప్రసాద వితరణకు జి.ఎన్.వి.జనార్ధన్‌రావు సూర్యకుమారి దంపతులు సహకరించారు. ఈ కార్యక్రమంలో సాకేతపురి వర్తక సంఘం, ఉత్సవ సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వి.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, ట్రెజరర్ గోపి కిషోర్, సభ్యులు గోవర్ధన్, కమల్ సాహు, సింగమనేని భాస్కర్, కైఫ్ అంకిరెడ్డి, తవిటిశెట్టి లక్ష్మీనారాయణ, అందే శివశంకర్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం టీడీపీ సీటు కోసం "వాగే" ప్రయత్నాలు

**-భద్రాచలం అసెంబ్లీ టీడీపీ సీటును ఆశిస్తున్న దుమ్ముగూడెం వాసి వాగే వెంకటేశ్వరరావు**

**-టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను రాజమండ్రిలో కలిసిన వాగే**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ టిక్కెట్ కోసం దుమ్ముగూడెం మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన వాగే వెంకటేశ్వరరావు ప్రయత్నాలు ముమ్మరం చేశాడు. ఈ సందర్భంగా భద్రాచలం టిక్కెట్‌ను తనకు కేటాయించాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను బుధవారం రాజమహేంద్రవరంలో కలిసి అభ్యర్థించాడు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి వాగే కృషి చేశాడు. గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్టీ కార్యవర్గంలో సభ్యుడిగా కొనసాగి పార్టీకి సేవలందించాడు. గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ తరుపున తన భార్యను టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దింపి గెలిపించుకున్నాడు. భద్రాచలం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని, గతంలో తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేసిన కొమరం ఫణీశ్వరమ్మ స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం పాలైందని, భద్రాచలం సొసైటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున పోటీ చేసిన అభ్యర్థి సొసైటీ ఛైర్మన్‌గా గెలిచి ప్రస్తుతం కొనసాగుతున్నాడని, నియోజకవర్గంలోని టీడీపీ బలంగా ఉందని, గెలుపు అవకాశాలు ఉన్నాయని, ఈ సందర్భంగా నారా లోకేష్‌ను ఆయన వివరించారు. భద్రాచలం అసెంబ్లీ టిక్కెట్ తనకు కేటాయిస్తే పార్టీ అభ్యర్థిగా గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యేపై అసంతృప్తిగా ఉన్నారని, తనకు భద్రాచలం టిక్కెట్ కేటాయించాలని నారా లోకేష్‌ను ఆయన అభ్యర్థించాడు. అక్రమ బనాయించి టిడిపి జాతీయ అధ్యక్షుడిని జైలులో నిర్బంధించడాన్ని ఆయన ఖండించారు. ప్రస్తుతం చంద్రబాబు ఆరోగ్య విషయాలను వాగే వెంకటేశ్వరరావు లోకేష్‌ను అడిగి తెలుసుకున్నాడు. త్వరగా జైలు నుండి బయటకు వచ్చేలా ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఈ సందర్భంగా వాగే తెలిపారు.

# కలకోటలో కాంగ్రెస్ ప్రచారం



**బోనకల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

మండలంలోని కలకోటలో కాంగ్రెస్ గడపగడపకు ఆరు గ్యారెంటీ పథకాల ప్రచారం గురువారం నిర్వహించారు. పిసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్ కుమార్ పాలొనగని పథకాల అవశ్యకతను ప్రజలకు వివరించారు. కిశోర్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ప్రతినెల రూ. 2500 అందజేయడంతో పాటు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రూ. 500లకే గ్యాస్ సిలీండర్, రైతులకు ఏటా రూ. 15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, పంటలకు రూ. 500 బోనస్, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇల్లు లేనివారికి ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షల సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం, ఇవన్నీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజుల్లో అమలు చేస్తామన్నారు. నెలకు రూ.4వేల ఫించన్, రూ. 10లక్షల ఆరోగ్య బీమా, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండంలో ఇంటర్నేషనల్ స్కూళ్ల నెలకొల్పుతామన్నారు. ఈ పథకాలు ప్రతి కుటుంబానికి అందాలంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. అందుకు హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యమాల రవికుమార్ ప్రతి గడపగడపకు వెళ్లుతూ పథకాలను ప్రజల్లోకి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్తగుండ్ల పురుషోత్తం, కలకోట యూత్ అధ్యక్షులు జంగం రాజేష్, గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ యంగల అమృత్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, యువజన నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'దళితుల' పేరుతో కెసిఆర్ నమ్మకద్రోహపు మోసాలు

## - బిజెపి ఆత్మీయసదస్సులో కేంద్రమంత్రి నారాయణస్వామి

**మధిర,అక్టోబర్19ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సాధనకోసం పోరాడి ప్రాణాలను అర్పించిన యువత త్యాగాలమీద ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలన్నింటిని విస్మరించిందని, ప్రజలను ప్రత్యేకించి దళితులను, బడుగుబలహీనవర్గాలను మోసం చేసిందని కేంద్ర సామాజికన్యాయశాఖామంత్రి ఎ.నారాయణస్వామి విమర్శించారు. బిజెపి బూత్‌స్థాయి ఆత్మీయసదస్సు మధిరలోని రెడ్డిగార్డెన్స్ లో గురువారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఆయనకు పార్టీ రాష్ట్రకిసాన్‌ఖేత్ అధ్యక్షుడు కొండపల్లిశ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గల్లాసత్యనారాయణ, మధిర ఇంఛార్జ్ ఏలూరినాగేశ్వరరావులతో పాటు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పట్టణంలోని అంబేద్కర్‌సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈసందర్భంగా జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి దళితున్ని తొలిముఖ్యమంత్రిని చేస్తానన్న కెసిఆర్ దానిని





విస్మరించడమే కాకుండా దళితుల అభ్యున్నతికి రాజ్యాంగంద్వారా, చట్టంద్వారా బడ్జెట్‌లో కేటాయించే నిధులను కూడా పూర్తిస్థాయిలో అందించలేదన్నారు. ఎన్నికల కోసం దళితబంధును తీసుకువచ్చి మాయమాటలతో తమ ఓటుబ్యాంకును కాపాడుకునేందుకు తమ పార్టీకే చెందిన వారి పేర్లతో లిస్టులు తయారుచేసి దళితులను మభ్యపెట్టారని, మోసం చేసారని తీవ్రస్థాయిలో విమర్శించారు. దేశాన్ని 60ఏళ్ళకు పైగా పాలించిన కాంగ్రెస్‌పార్టీ ఓబిసిలకు న్యాయం చేయలేదని, ఎన్నికల వేళ అధికారం కోసం బిఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలుప్రజలను మోసం చేసేందుకు వచ్చాయని ప్రజలు నమ్మవద్దని అన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించేదిశగా 33శాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించిన ఘనత బిజెపి ప్రభుత్వానిదేనన్నారు. దేశంలో ప్రకృతివైపరిత్యాలు కరోనా వంటి విపత్కర పరిస్థితులు వచ్చినా దేశంలో ప్రజలకు ఆరోగ్యభరోసాను, చేయూతను అందించడంతో పాటు ప్రపంచదేశాలకు మనదేశం వ్యాక్సిన్‌ను అందించి కోట్లాదిమందికి ప్రాణదానం చేసామన్నారు. ప్రజలు సుస్థిర ప్రభుత్వాన్ని అందించే భాజపాకు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈసదస్సులో బిజెపి పార్టీకి చెందిన జిల్లా, మండల, నియోజకవర్గస్థాయి నాయకులు చిలువేరుసాంబశివరావు, విజయరావు, పాపట్లరమేష్, గుండాచంద్రశేఖర్‌రెడ్డి, మోహన్‌రావు, రవిచంద్, స్వర్ణాకర్, నాగేంద్రబాబు, రామిశెట్టినాగేశ్వరరావుల తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలుతో సంక్షేమం కాంగ్రెస్‌కే సాధ్యం

## -మధిరలో కాంగ్రెస్ ప్రచారంలో 'నందిని'

**మధిర,అక్టోబర్19ప్రభాతవార్త**

రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు అన్నివర్గాల సంక్షేమానికి కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారెంటీలతో ప్రజల ముందుకు వచ్చిందని, ఇవే పార్టీ గెలుపుకు అస్త్రాలుగా మారనున్నాయని మధిర సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క సతీమణి మల్లునందిని అన్నారు. గురువారం మధిరలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా ఉన్న భట్టివిక్రమార్క తరుపున ఎప్పటిలాగే అన్నీతానై తనయుడు సూర్యవిక్రమాదిత్యతో కలిసి ప్రచారాన్ని ముమ్మరం చేసారు. మధిర పట్టణంలోని ప్రముఖులను, విద్యావేత్తలను, రాజకీయనాయకుల



ను కలిసారు. కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ప్రజలకు భరోసానిచ్చేవిగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఇచ్చిన హామీలు, మ్యానిఫెస్టోపై ప్రజల్లో నమ్మకం లేదన్నారు. పార్టీశ్రేణులు కార్యకర్తలు పార్టీ గ్యారెంటీలను ఇంటింటికి చేర్చి విస్తృతంగా ప్రచారాన్ని చేయాలని, బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళకాలంలో అమలుచేయని సంక్షేమపథకాలు, హామీలు, వాటివలన ప్రజలకు, నిరుద్యోగులు, యువతకు జరిగిన నష్టాన్ని వివరించాలని కోరారు. కార్యక్రమాలలో నాయకులు వేమిరెడ్డిశ్రీనివాసరెడ్డి, దేవిశెట్టిరంగ, రంగాహనుమంతరావు, యన్నంకోటేశ్వరరావు, పారుపల్లివిజయ్, తూమాటినవీన్ పాల్గొన్నారు.




## శ్రీమహాచండిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం



**ఎర్రుపాలెం,అక్టోబర్ 19, ప్రభాతవార్త :**

ఎర్రుపాలెం మండలం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్ధానం జమలాపురం శ్రీ శోభకృత్ నామ సంవత్సర శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్స వంలో భాగంగా 5వ రోజు అమ్మవారు శ్రీమహాచండిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 10గంటలకు గోపూజ,





మహాచండిదేవికి ప్రత్యేక పూజలు, ఉదయం 11గంటలకు శ్రీ అలివేలు మంగమ్మ వారి ఆలయం వద్ద సామూహిక కుంకుమార్చన సహిత లలితా సహస్రనామ పారాయణ నిర్వహించారు. మధ్యాహ్నం 12గంటలకు అన్నప్రసాద వితరణ చేశారు.

## బిడ్డగా ఆశీర్వదించండి మధిర అభివృద్ధికి కృషిచేస్తా: లింగాల



**మధిర,అక్టోబర్19ప్రభాతవార్త**

జిల్లా పరిషత్‌ఛైర్మన్‌గా మధిర నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమపథకాలను అందించడంతో పాటు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేసానని, తనను మీబిడ్డగా అశీర్వదించి ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని ఈప్రాంత అభివృద్ధికి కృషిచేస్తానని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ కోరారు. గురువారం మధిరలోని పలువురు ప్రముఖులను వారి ఇండ్లకువెళ్ళి కలిసిన ఆయనకు వారి నుండి ఆత్మీయస్వాగతం లభించింది.

రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీ గెలుపు లక్ష్యంగా మధిర నియోజకవర్గంలో నాయకులు ప్రచారాన్ని విస్తృతం చేసారు. మధిర మండలంలోని పలు గ్రామాలలో పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డులవారీగా పార్టీ నాయకులతో ఆయన సమావేశాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన సూచనలు, ఆదేశాల మేరకు గ్రామాలలో రాజకీయాలకు అతీతంగా అన్నిపార్టీలకు చెందిన వారిని కలిసి ప్రగతినివేదికను అందచేసే పనులను నిర్వహించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో పదేళ్ళకాలంలో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పరిచిందన్నారు. మధిర నియోజకవర్గంలో ద్వారా అనేక అభివృద్ధి పనులతో పాటు సంక్షేమపథకాల వర్తింపులో జిల్లాలో అగ్రబాగాన నిలిచిందన్నారు. మధిరలో బిఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని కోరారు. ఈసమావేశాల్లో మాజీ ఎఎంసిఛైర్మన్ చిత్తారునాగేశ్వరరావు, మండల బాద్యులు రావూరిశ్రీనివాసరావు, బొగ్గులభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఎడవల్లికే కాంగ్రెస్ టిక్కెట్..?

**- బీసీ సామాజిక వర్గం నుంచి**

**కన్ఫామ్ చేసినట్లు సమాచారం**



*కొత్తగూడెం, అక్టోబర్ 19 - (ప్రభాతవార్త):*
హస్తం పార్టీలో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎడవల్లి కృష్ణకు టిక్కెట్ కన్ఫామ్ చేసినట్లు విశ్వసనీయ వర్గాలు చెప్పుకుంటున్నారు. అయితే ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న కొత్తగూడెం నియోజకవర్గంలో మరలా పార్టీ గెలవాలంటే కేవలం ఎడవల్లి కృష్ణకు టిక్కెట్ ఇస్తేనే సాధ్యం అవుతుందని, అలా కాదని ఎవరికి టిక్కెట్ ఇచ్చినా ఓటమి తప్పదంటూ పలువురు చెప్తున్నారు. ప్రజల్లో సానుభూతి ఉన్న వ్యక్తిగా, బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎడవల్లి కృష్ణకు టిక్కెట్ కన్ఫామ్ చేయడంతో కార్యకర్తలు, అనుచరులు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. పొత్తులో భాగంగా ఇతరులకు టిక్కెట్ ఇస్తే పార్టీ ఓటమి చవిచూడాల్సి వస్తుందని, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసుకుంటూ పార్టీ కోసం అనునిత్యం తపిస్తున్న ఎడవల్లి కృష్ణకు టిక్కెట్ ఇవ్వాల్సిందేనంటూ కార్యకర్తలు, నాయకులు, అనుచరులు భీష్మించుకొని కూర్చున్నారు. ఈ నేపధ్యంలో పార్టీకి పూర్వ వైభవం తెచ్చిన ఎడవల్లి కృష్ణకు కొత్తగూడెం టిక్కెట్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఎడవల్లికి టిక్కెట్ ఇస్తే తమ పరిస్థితి ఏంటని ఇతర పార్టీల అభ్యర్థులు ఆలోచనలో పడ్డట్టు తెలుస్తోంది.

## ఘనంగా బతుకమ్మ సంబురాలు

*జూలూరుపాడు, అక్టోబర్ 19 - (ప్రభాతవార్త):*



మండలంలో గత ఆరు రోజులుగా బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకుంటున్నారు. మహిళలు ప్రత్యేకంగా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి కూడళ్లలో పెట్టి ఆటపాటలతో సందడి చేస్తున్నారు. మండలంలోని జూలూరుపాడు వెంగన్నపాలెం పాపకొల్లు గుండెపుడి, కాకర్ల, పడమటి నర్సాపురం తదితర గ్రామాల్లో బతుకమ్మ వేడుకలనుర పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. వెంగన్నపాలెంలో ఆర్యవైశ్య మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు తొండెపు నాగమణి ఆధ్వర్యంలో వారి గృహంలో జరుపుకుంటున్న బతుకమ్మ సంబురాల్లో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయబాయి పాల్గొని మహిళలతో కోలాట చప్పుళ్లతో ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో తొండెపు నాగమణి, నవీన్, లేళ్ల వెంకటరెడ్డి, సుమంత్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జేవీఆర్‌వోసీలో అమ్మవారి అన్నదానంలో పాల్గొన్న రజాక్

*కొత్తగూడెం, అక్టోబర్ 19 - (ప్రభాతవార్త):*



సత్తుపల్లి జేవీఆర్‌వోసీ శ్రీ దుర్గాభవాని అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా జరిగిన అన్నదానంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఓసీ ఇంచార్జిలు ఉపేంద్ర చారీ, క్రాంతి, రమేష్‌బాబు, చెన్నకేశవరావు, మాధవరెడ్డి, సురేష్, గుమ్మడి వెంకటేశ్వర్లు, కంచి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## జీఎస్ఆర్ ట్రస్టు సేవలు మరువలేనివి

*కొత్తగూడెం, అక్టోబర్ 19 - (ప్రభాతవార్త):*
డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు అందించిన ప్రోత్సాహం మరువలేనిదని జిల్లా గ్రంథాలయంలో చదువుతున్న పాఠకులు, నిరుద్యోగ యువతీ, యువకులు కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్, బ్యాంకింగ్, డీఎస్సీ, గ్రూప్ 1,2,3,4, స్టాఫ్ సెలక్షన్, రైల్వే పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు జీఎస్ఆర్ చేయూత ఇవ్వాలని,తన ట్రస్టు ద్వారా 5 నెలలు పాటు పూర్తి ఉచిత మధ్యాహ్న భోజనం, ఉదయం, సాయంత్రం టీ ఏర్పాటు చేశారని, మెటీరియల్ కూడా ఇచ్చారని, ఈ సేవలను ముందుముందు కూడా కొనసాగించాలని వారు కోరారు.



## కేసీఆర్ సభకు మహిళలు అధిక సంఖ్యలో తరలాలి : కొల్లు

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 19 - (ప్రభాతవార్త):*



వచ్చేనెల 5వ తేదీన సీఎం కేసీఆర్ కొత్తగూడెం వస్తున్నందున జరగనున్న బహిరంగ సభకు మహిళలు అధిక సంఖ్యలో తరలి రావాలని సీనియర్ ఎంపీటీసీ, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు కొల్లు పద్మ అన్నారు. మండలంలోని శ్రీనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలతో మాట్లాడారు. సీఎం ప్రసంగం విని కేసీఆర్ సభను విజయవంతం చేయాలని, కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా వనమాను గెలిపించాలని కోరారు. రాధిక, భద్రమ్మ, సుజాత, జయ, పద్మ, పావని, నాగమణి, కుమారి, లావణ్య, ఉమ, సునీత, నీరజ, రేణుక, నిర్మల, రాధ, జయ, శిరీష, రమ, శారద, శైలజ పాల్గొన్నారు.

## ప్రపంచ కప్‌లో ఇండియా గెలవాలి

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 19 - (ప్రభాతవార్త):*



ప్రపంచ క్రికెట్ విజేతగా ఇండియా గెలవాలని కోరుకుంటూ స్థానిక శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో గాంధీపథం ట్రస్టు ఆధ్వర్యంలో జాతీయ జెండా పట్టుకొని ప్రదర్శన చేశారు. చింతలచెర్వు గెరోష్ ఆధ్వర్యంలో క్రీడా మైదానంలో మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రామలక్ష్మణులు, ట్రస్టు సభ్యులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు ఏర్పాటు

**తహసీల్దార్ వీరభద్రప్రసాద్**

*పినపాక, అక్టోబర్ 19, (ప్రభాతవార్త*
మండల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను మండల తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్టోబర్ చివరి వరకు ఆన్‌లైన్‌లో నూతన ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల కేంద్రాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా వసతులు కల్పించాలన్నారు. పాఠశాలలో పోలింగ్ కేంద్రాల పరిస్థితులను పరిశీలించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ వసతి, లైటింగ్, వృద్ధులకు, దివ్యాంగులకు ర్యాంపులు తదితర విషయాలను పరిశీలించి నివేదిక తయారు చేశామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సైతం గుర్తిస్తున్నామన్నారు. ఆన్‌లైన్‌లో నూతన ఓటరుగా నమోదు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించాలని బిఎల్‌ఓలను ఆదేశించారు. ఆర్ఐలు బాలకృష్ణ, వీరభద్రం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి పాటించాల్సిందే

**ఎంపిడీఓ చంద్రశేఖర్**

*పినపాక, అక్టోబర్ 19, (ప్రభాతవార్త*
నవంబర్ 30 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎలక్షన్ కోడ్ ఆఫ్ కండక్ట్ అన్ని రాజకీయ పార్టీలు పాటించాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ ఆదేశించారు. గురువారం ఆయన ఇ.బయ్యారంలో పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీ లేదా అభ్యర్థి కుల, మతాల ఆధారంగా ఓట్లు అడగరాదని, ఆలయాలు, మసీదుల, చర్చిలు వంటి మతపరమైన ప్రదేశాల్లో బహిరంగ సభలు కాని, వాటి ద్వారా ఓట్లు అడగడం చేయరాదన్నారు. భవనాలపై, గోడలపై, వాహనాలపై కరపత్రాలు అంటించడం, పార్టీ జెండాలు ప్రదర్శించడం, బ్యానర్లు ప్రదర్శించడం వంటి చర్యల కోసం మండల ఆర్ఓ అనుమతి తో పాటు సంబంధి యాజమాని అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అలా కాకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు. బహిరంగ సభలు, నిర్వహించే ముందు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎలక్షన్ కోడ్ కండక్ట్ ప్రకారం రాజ్యాంగంలో 324 ఆర్టికల్ ప్రకారం అభ్యర్థులు నియమ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఆర్ఐ బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాలిపేరు చివరి భూములకు సాగునీరు విడుదల

**-ఎడమ కాలువలో పిచ్చిమొక్కలు,**

**తూటి కాడలను తొలగించిన తాలిపేరు అధికారులు**

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :*
దుమ్ముగూడెం మండలంలోని తాలిపేరు ప్రధాన ఎడమ కాలువ ద్వారా ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందక గత కొన్ని రోజులుగా రైతులు సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. దీంతో కొన్ని రోజులుగా తాలిపేరు అధికారులు ఎడమ ప్రధాన కాలువలో తూటికాడలు, పిచ్చిమొక్కలను తొలగించారు. దీంతో నీటి ప్రవాహం పెరగడంతో ఆయకట్టు చివరి భూములకు గురువారం నీటి సరఫరాను విడుదల చేశారు. ప్రస్తుతం ఆయకట్టు చివరి భూములకు సాగునీరు పంపుతున్నట్లు క్రమేపి మిగతా భూములకు కూడా సాగునీరు అందేలా చర్యలు చేపట్టనున్నట్లు తాలిపేరు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల సాగునీటి సమస్య తలెత్తింది. దీంతో గత కొన్ని రోజులుగా పంటభూములకు సాగునీరు అందక రైతులు లబోదిబోమంటున్నారు. తాలిపేరు ఎడమ కాలువ ద్వారా పండే పంటలకు సక్రమంగా నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తాలిపేరు కాలువలోని పిచ్చిమొక్కలు, తూటి కాడలు తొలగించడంతో నీటి ప్రవాహం పెరిగి రైతులకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.



# కొత్తగూడెం టిక్కెట్ ఎడవల్లికే కేటాయించాలి

**పాల్వంచ, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ టిక్కెట్‌ను ఎడవల్లి కృష్ణకు కేటాయించాలని పాల్వంచ మండల , పట్టణ కాంగ్రెస్ కమిటీ డిమాండ్ చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం టిక్కెట్‌ను బీసీ అభ్యర్థి ఎడవల్లి కృష్ణకు ఇవ్వాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 3 జనరల్ సీట్లలో ఖమ్మం, పాలేరు, ఓసీలకు కేటాయించిన దృష్ట్యా జిల్లాలో అత్యధిక బీసీ జనాభా ఉన్న కొత్తగూడెం టిక్కెట్‌ను బీసీలకు కేటాయించాలని, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఒక్కో పార్లమెంట్‌లో 2 బీసీలకు కేటాయిస్తామన్నారు. అదే విధంగా నిరంతరం పార్టీ అభివృద్ధికి శ్రమిస్తున్న ఎడవల్లి కృష్ణకు ఇవ్వాలని కోరారు. ఎడవల్లి ఉంటే ఖచ్చితంగా



గెలుస్తారని చెప్పారు. ఈ సమావేశంలో చారీ, కట్టా సోమయ్య, కొండం వెంకన్న గౌడ్, వన్నపురం శ్రీనివాసరావు, బత్తుల వెంకటేశ్వరరావు, బండి సత్యనారాయణ, చంద్రగిరి సత్యనారాయణ, పోశెట్టి విజయ్, బద్ది కిషోర్‌లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలి

**- నియోజకవర్గంలో సీపీఐ గెలుపు ఖాయం**

**చుంచుపల్లి, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**

సంక్షేమ పథకాలు అమలులో, నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో చతికలపడిన కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా బీఆర్ఎస్‌కు వీడ్కోలు పలకాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. విద్యానగర్ కాలనీలో గురువారం జరిగిన చుంచుపల్లి మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల సంక్షేమం కోసం కాకుండా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు, చోటామోటా నాయకులకు డబ్బులు సమకూర్చే పథకాలుగా మారాయన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదల దరిచేరలేదన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో అధికారం చేపట్టిన కేసీఆర్ ప్రభుత్వం ఆ నినాదాన్ని ఆటకెక్కించి కుటుంబ పాలనకు తెరతీశారని విమర్శించారు. వీరస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బందెల నర్సయ్య, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్‌రావు, వంగా వెంకట్, బానోత్ గోవిందు, పోలమూరి శ్రీనివాస్, రాంచందర్, ఎస్‌వీ రమణమూర్తి, గుమ్మడి సాగర్, భాగం మహేశ్వరరావు, రాంచందర్, సుధాకర్, రాంజి, ఈశ్వర్, జులేఖ తదితరులు పాల్గొన్నారు.



## వర్గీకరణ సాధన కోసం అంతిమ పోరాటానికి సిద్ధం కావాలి

**జూలూరుపాడు, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**



ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడానికి మాదిగ ఉపకులాలు అంతిమ పోరాటానికి సిద్ధం కావాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ పిలుపునిచ్చారు. వరీనగకరణ జరగకపోవడం రాజకీయ పార్టీల వైఫల్యమేనని గుర్తు చేశారు. బీజేపీ గతంలో ఇచ్చిన హామీని ఆచరణ అమలు కోసం నవంబర్‌లో జరిగే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 7న మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు మాదిగలందరూ రాజకీయాలకు అతీతంగా రాజధానికి లక్షలాదిగా తరలించడానికి ప్రతీ ఒక్క నాయకుడు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి మాదిగలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నిక చేశారు. మండల అధ్యక్షుడిగా మందా సురేష్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా గార్లపాటి గోపాల్ మాదిగ, మండల అధికార ప్రతినిధిగా ఇడుపుల సాంబ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా మిర్యాల కిరణ్‌కుమార్, నల్లగట్ల రాము , ఉబ్బనపల్లి రాములు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతురాజు నాగరాజు, కోట కుమార్, ఆదాం, చాపలమడుగు నరసింహారావు, సుగుణారావు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ వార్త

## అమ్మవారి మంటపాల్లో కుంకుమ పూజలు

**పాల్వంచ, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**



పాల్వంచ గాంధీ బొమ్మ వద్ద, శాస్త్రీరోడ్‌లో ప్రతీ ఏడాది వలే ఈ ఏడాది కూడా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం నాడు కుంకుమ పూజలు, హోమం పూజలు జరిగాయి. అమ్మవారి పడిపూజ చేశారు. ప్రత్యేక అలంకరణలో శాఖాంబరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చలువాది ప్రకాష్, సంపత్ మంత్రి, దోమల ప్రవీణ్, మంగారావు, శంకరమ్మలు పాల్గొన్నారు.

## వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**జూలూరుపాడు, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**



మండలంలోని దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తులు అత్యంత వైభవంగా జరుపు కుంటున్నారు. మండలంలోని వెంగన్న పాలెం, జూలూరుపాడు, పాపకొల్లు, గుండెపుడి తదితర గ్రామాల్లో గత ఐదు రోజులుగా దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుగుతు న్నాయి. జూలూరుపాడు రామాలయం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి మంటపంలో కుంకుమార్చన పూజలు జరిగాయి. అనంతరం వేసిన కాంతార వేషధారణ భక్తులను ఆకట్టుకుంది. పాపకొల్లు కోట మైసమ్మ తల్లి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో కొదుమూరి కోటేశ్వరరావు, రామిశెట్టి రాంబాబు, మద్దిశెట్టి పద్మా తదితరులు పాల్గొన్నారు.



## 90 మందితో కూలీలైన్‌లో బూత్‌కమిటీ ఏర్పాటు



**కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో మిత్రపక్షాల సహకారంలో సీపీఐని గెలిపించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. కూలీలైన్ 23వ వార్డులో ఏరియా సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని కూలీలైన్ ఏరియా 23, 33, 34, 35, 36 వార్డుల పరిధిలో ఉన్న 10 బూత్‌లకు ఒక్కో బూత్‌కు పది మంది చొప్పున 90 మందితో బూత్ కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. సీపీఐ పార్టీ గెలుపు కోసం బూత్ కమిటీల సహకారం ఎంతో ఉంటుందని అన్నారు. మామిడిపల్లి బుచ్చిరాములు, కందుల జ్ఞానయ్య, కత్తెర రవీందర్, గడ్డం రాజయ్య, అనంతగిరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# లొద్దిగండి చెరువును పునరుద్ధరించండి

**- గిరిజనులకు తాగునీరు అందించలేని పాలకులకు బుద్ధి చెప్పాలి**

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్**

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**

మండల పరిధిలో ఉల్వనూరు ఎస్సీ కాలనీలో 15 ఏండ్ల క్రితం పూడ్చిన లొద్దిగండి చెరువును కొత్తగూడెంలో గెలిచిన వెంటనే పునరుద్ధరిస్తామని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ హామీ ఇచ్చారు. మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమంలో భాగంగా గురువారం యానంబైలు, సత్య నారాయణపురం, ఉల్వనూరు, మొండికట్ట గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... లొద్దిగండి చెరువును పూడ్చి వేయడంతో వందలాది ఎకరాలకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా మారుమూల గిరిజన గ్రామాల్లో తాగునీరు సరఫరా లేక చుట్టుపక్కల చెరువుల నుంచి నీళ్లు తెచ్చుకొని



తాగడం మూలంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ప్రభుత్వం పాలకులు ఇన్ని ఏండ్లు అయిన నీళ్లను మనుషులుగా చూడకపోవడం బాధా కరమన్నారు. నియోజక వర్గంలో ఎవరు గెలిచినా సమ స్యలు పరిష్కరిం చడంలో విఫలమయ్యారని విమర్శించారు. కొత్తగూడెంలో కొత్తవారిని ఎప్పుడు ఆదరిస్తారని అదే క్రమంలో ఈ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. ఈ కారర్యక్రమంలో కాటబోయిన వసుంధర, ప్రవీణ్‌కుమార్, బండి రమణి, కేతిని కుమారి, కోలా మల్లికా, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బీ ఫామ్ వచ్చిన అభ్యర్థి గెలుపే లక్ష్యం

## అందరి గుర్తు ఒక్కటే.. అదే హస్తం గుర్తు అంటూ కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనంలో తీర్మానం



**చండ్రుగొండ, అక్టోబర్ 19 – ప్రభాతవార్త:**
రాష్ట్రంలో మరో నెలలో రానున్న ఎన్నికల నేపథ్యంలో మండలంలో రాజకీయంవేడెక్కింది. అందులోనే గత వారం రోజుల నుంచి మండలంలో అధికార పార్టీ నాయకుల ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ సీనియర్ నాయకులను కార్యకర్తలను తమ పార్టీలోకి ఆహ్వానించి గురువారం మండలంలో అధికార పార్టీ నిర్వహిస్తున్న బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డితో పాటు మరికొందరు పార్టీలోకి వెళ్తున్న క్రమంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించారు. వర్గ విభేధాలకు తావు లేకుండా అందరూ ఒక్కటే... పాత కాంగ్రెస్.. కొత్త కాంగ్రెస్ పార్టీ నాయకులు లేదు అంటూ అందరూ ఒక్కటే అని నిరూపించుకునేందుకు మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు అయ్యన్నపాలెం లాస్య గార్డెన్ ఆవరణలో కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని వందల సంఖ్యలో కార్యకర్తలు నాయకులు స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి లాస్య గార్డెన్ వరకు ర్యాలీగా వెళ్లి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు పలువురు మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎజెండాగా తీర్మానించారు. అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి ఇద్దరు అభ్యర్థుల మధ్య కాంగ్రెస్ బీఫాం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో గ్రూప్ రాజకీయాలకు స్వస్తి పలికి అధిష్టానం ఏ అభ్యర్థికి బీ ఫాం ఇచ్చిన ఆ అభ్యర్థి గెలుపు కోసం మనమందరం పనిచేయాలని చర్చించుకున్నారు. ఒక్కరు పార్టీ మారినంత మాత్రాన అధికార పార్టీకి ఒరిగిందేమీ లేదు అలా అని కాంగ్రెస్ పార్టీకి పెదనద నష్టమేమీ లేదని, గత ఎన్నికల్లో ఇదే కాంగ్రెస్ టీడీపీ ఒట్లతో గెలిచిన అశ్వారావుపేట ఎమ్మెల్యే తనను నమ్మి ఒట్లు వేసిన ఓటర్లందరినీ నమ్మించి అభివృద్ధి వంకతో అధికార పార్టీలోకి వెళ్లిన ఆయన మండలంలో అభివృద్దినద చేసినాని అంటూ చెప్పుకొస్తున్న ఎమ్మెల్యేకు గత నాలుగు సంవత్సరాల నుంచి సీతాయిగూడెం ప్రాజెక్టు అలుగు తెగి నీరు లేక రెండు వేల ఎకరాలకు పైగా ఉన్న రైతులు ఇన్ని సంవత్సరాలుగా పంటలకు నీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న అన్నదాతలు ఆయన కండ్లకు కనిపించడం లేదా... మండలంలో పలు



కార్యక్రమాలను పలుమార్లు ప్రాజెక్టు అలుగు సమస్యలను పరిష్కరించాలని ధరఖాస్తు రూపంలో విన్నవించుకున్న ఆ ధరఖాస్తులన్నీ బుట్ట దాఖలు చేసిన ఆయన మళ్లీ మండలంలోని ఏ ముఖం పెట్టి ఓట్లు అడిగేందుకు వస్తారు. ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు.. తీర్పించే సమయం ఆసన్నమైందని ప్రజలే ఓటు రూపంలో గుణపాఠం చెప్పేందుకు ఎదురుచూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు ఆధ్వర్యంలో పడనవసరం లేదు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అంటూ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోని మండలంలోనే పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సభకు ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ వద్దిరాజు

**కొత్తగూడెం, అక్టోబర్ 19 – ప్రభాతవార్త:**
జిల్లాలో వచ్చేనెల5వ తేదీన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ జరగనుంది. ఇందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జరిగే ఈ సభకు బీఆర్ఎస్ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ప్రకాశం స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభ ఏర్పాట్లను రాజ్యసభ సభ్యుడు వద్దిరాజురవిచంద్ర ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రముఖులు రాఘవ, అమృత్ చౌహాన్, సర్దార్ పుటం, పురుషోత్తంరావులతో ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, ఎంపీపీ శాంతి, నాయకులు పాల్గొన్నారు.

## గిరిజనేతరులకు గృహలక్ష్మీ అమలుపై స్టే ఉత్తర్వులు ఇచ్చిన హైకోర్టు

**పాల్వంచ, అక్టోబర్ 19 – ప్రభాతవార్త:**



షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు గృహలక్ష్మీ అమలుపై స్టే ఉత్తర్వులు హైకోర్టు ఇచ్చిందని, షెడ్యూల్ ప్రాంత పరిపాలనపై అవగాహన లేని అధికారులు, హక్కుల ఉల్లంఘన జరుగుతున్నా నోరు మెదపని ప్రజా ప్రతినిధులు ఉన్నారని ఆదివాసీ సేన రాష్ట్ర కార్యదర్శి శెట్టిపల్లి శ్రీను, నాగార్జున, జంపన్న, సురేష్‌లు ఆరోపించారు. పాల్వంచలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎల్‌టీఆర్, పీసా చట్టాలకు ఆదివాసీల రక్షణలో ప్రత్యేక స్థానం ఉన్నాయని, ఇటీవల షెడ్యూల్ ప్రాంతంలో గృహలక్ష్మీ పథకం అమలు విషయంలో అధికారులు సాధారణ ప్రాంతానికి విడుదల చేసిన జీవోనే, షెడ్యూల్ ప్రాంతానికి అమలు అవుతాయని ప్రచారం చేస్తూ ఎటువంటి హక్కులు లేని గిరిజనేతరులకు సైతం గృహలక్ష్మీ పథకం ద్వారా ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక లబినద చేకూరేలా జీవో 25ను రూపొందించారని, ఈ జీవోను బలవంతంగా ఆదివాసీ ప్రాంతాల్లో అమలు చేసేలా, ముఖ్యంగా లబ్దిదారుల ఎంపిక పెసా గ్రామ సభల ద్వారా జరగాల్సి ఉన్నప్పటికీ అందుకు విరుద్ధంగా అధికారులు ప్రవర్తించడం సరికాదని, గిరిజనులకు న్యాయం చేయాలని అన్నారు.

## మంత్రి పువ్వాడ గెలవాలని ప్రత్యేక పూజలు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
41వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపు కోసం గురువారం డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, డివిజన్ నాయకులు డివిజన్‌లోని శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించి, అనంతరం గడప గడపకు తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఓటర్ వెరిఫికేషన్ సర్వే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రేగళ్ల కొండల్, సాయికుమార్, అరుణ, వేమన్, సల్మాన్, ఇమ్రాన్, పవన్ పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ కర్నాటి కృష్ణ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
చెరువు బజార్ నంగు శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గురువారం జై దుర్గామాత కమిటీ(ఉత్తరప్రదేశ్) వారు దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శివకుమార్, సజన్ యాదవ్, రామ్ పాశవాన్, కుమార్, పటేసారి, మేబులాల్, డివిజన్ నాయకులు రేగళ్ల కొండల్, వేమన్, నాగరాణి, రేగళ్ల రాణి, రామ తదితరులు పాల్గొన్నారు.



## లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలి

**-మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియంలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు పరిశీలించిన జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 19ః**
ఈ నెల 22న మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియంలో జరుగనున్న బతుకమ్మ సంబురాలు, ఫ్యామిలీ డే వేడుకల ఏర్పాట్లను గురువారం ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఏరియా అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే సంబురాలకు పెద్ద సంఖ్యలో సింగరేణీయులు వారి కుటుంబ సభ్యులు రావడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా వేడుకలు ప్రశాంతంగా జరిగేలా విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం వీసం కృష్ణయ్య, ఏరియా అధికారులు డి. వెంకటేశ్వర్లు, సలగల రమేష్, యం.నర్సి రెడ్డి, డాక్టర్ శేషగిరిరావు, సింగు శ్రీనివాసరావు, వి. రామేశ్వరరావు, ఎండీ. షబీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం



**-సీఎం కేసీఆర్ హాట్రిక్ విజయం ఖాయం**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్19 ః**
సమగ్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మున్సిపాలిటీలోని రాజుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 120 కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరడంతో గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎంకేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పినపాక నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధినిచూసి ఇతర పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని, బీఆర్ఎస్‌తోనే కార్యకర్తలకు భరోసా అని అన్నారు. ప్రతి ఇంటికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందాయని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో అందరిని ఎంతగానో ఆకర్షించిదని, అద్భుతంగా మ్యానిఫెస్టో ఉందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరుగాలనేదే సీఎం కేసీఆర్ సంకల్పం అన్నారు. ప్రజలు మంచి చేసిన ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఐటీ సొల్యూషన్స్ కృషి

**-మనలను ఆదర్శంగా తీసుకునే స్థాయికి ఖమ్మం ఎదిగింది**

**-రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మీ ఓట్ వేసి గెలిపించండి**

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం పట్టణంలో ప్రకాష్ బత్తినేని ఆధ్వర్యంలో సోవరిన్ ఐటీ సొల్యూషన్స్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. సోవరిన్ సొల్యూషన్స్ అధినేత బత్తినేని ప్రకాష్ వాళ్ళ నాన్న మా కుటుంబ సభ్యులు అని, ఎన్నికలకు వాళ్ళ కుటుంబ సభ్యులు ఇక్కడ లేకపోయినా వారి మద్దతు నాకు ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. శ్రీరామ్ హిల్స్‌లో 30 మందితో చిన్న ఐటీ సొల్యూషన్స్‌గా ప్రారంభం అయి నేడు అద్భుతంగా ఉన్నత స్థానానికి ఎదిగిందని కొనియాడారు. ఖమ్మం నగర, జిల్లా యువతకు ఖమ్మంలోనే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇక్కడ ఐటీ సొల్యూషన్స్ ఏర్పాటు చేసేందుకు కృషి కంపెనీకి అభినందనలు తెలిపారు. మనం ఐటీ హాబ్ కట్టిన తర్వాత కరీంనగర్‌తో పాటు ఇతర జిల్లాల్లో ఐటీ హబ్‌లు నిర్మించారు. మనలను ఆదర్శంగా తీసుకునే స్థాయికి ఖమ్మం ఎదిగిందని అన్నారు. ఖమ్మం నగరాన్ని ఎవరు అభివృద్ధి చేస్తారు, ఎవరి చేతిలో ఖమ్మం ముందుకు వెళ్తుంది అనుకుంటున్నారో వారికి మీ మద్దతు ఇవ్వాలని, మీకు, మీ కుటుంబ సభ్యులకు చెప్పండి అజయ్‌కు మద్దతుగా నిలిచి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో అజయ్‌కు మీ ఓట్ వేసి గెలిపించండి అని కోరారు. ఈ 40 రోజులు మీ పని చేసుకుంటూనే మా పని చేసి పెట్టండని, నా గుర్తు కారు గుర్తు అని, దాని మీద ఓటు వేసి నన్ను గెలిపించండని కోరారు. ఈ సందర్భంగా యువత అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. టెక్నాలజీలో వస్తున్న మార్పులు, నూతన ఆవిష్కరణలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరిన 50 కుటుంబాలు

**-పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మంత్రి పువ్వాడ**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం నగరం ముస్లిం మైనార్టీ దూదేకుల వృత్తి సంక్షేమం సంఘం నగర అధ్యక్షుడు ఎస్‌కే.ఉస్మాన్ ఆధ్వర్యంలో 21వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో ఎస్‌కే.సైదులు, ఎస్‌కే.సజ్జు, ఎస్‌కే.రేష్మా, ఎస్‌కే.సయ్యద్, ఎస్‌కే.సోన్దు, ఎస్‌కే.సైదాన్, ఎస్‌కే.సల్మా, ఎస్‌కే.సైదాబి, ఎస్‌కే.మల్సూర్ భీ, ఎస్‌కే.బాబీ, ఎస్‌కే.ఆఫ్రీన్, ఎస్‌కే.సుభాన్, ఎస్‌కే.నూర్జహాన్, ఎస్‌కే.ఫాయజ్, ఎస్‌కే.ఆఫ్రోజ్, ఎస్‌కే.ప్రణయ్, అభినయ, వెంకటేష్, అక్రం, ఎస్‌కే.నూర్జహాన్, ఎస్‌కే.సలీమ్, ఎస్‌కే.మున్నా, ఎస్‌కే.కాలీషా, ఎస్‌కే.నస్రీన్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ సంక్షేమం కోసం అనేక పనులు చేసిందని గుర్తు చేశారు. ముఖ్యంగా మైనార్టీ బందు పథకం ద్వారా పేద కుటుంబాలను ఆదుకోవడానికి రూ.లక్ష రుణంగా కాకుండా తిరిగి చెల్లించకుండా గ్రాంట్‌ను అందిస్తుంది అన్నారు. కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే వాడుకుని వదిలేసే ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, ప్రచార కార్యదర్శి షకీన, కార్పొరేటర్ మక్బూల్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు తాజ్ ఉద్దీన్, ఫాయాజ్, సలీం, సిటీ లైబ్రరీ చైర్మన్ ఆశ్రిఫ్, షంశుద్దీన్, నజిముద్దీన్, సిద్దా సాహెబ్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో వినూత్నంగా బతుకమ్మ వేడుకలు



**ముగ్గులను ఆసక్తిగా తిలకించిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



**ఖమ్మం, అక్టోబర్ 19, ప్రభాతవార్త ః** నూతన కలెక్టరేట్‌లో ప్రతిరోజు వినూత్నంగా బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నారు. మహిళా ఉద్యోగులు సంబురంగా జరుపుకున్నారు. రాబోయే శాసనసభ సాదారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బతుకమ్మ సంబురాల్లో ఎన్నికల భావనతో చేపట్టిన ముగ్గుల పోటీల్లో మహిళా ఉద్యోగినీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్నికలకు సంబంధించిన లోగో, సి విజిల్, నినాధాలతో ఉద్యోగినులు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. జిల్లా ఎన్నికల అదికారి, జిల్లా కలెక్టర్ విపి గైతమ్ ముగ్గులను ఆసక్తీగా తిలకించి పాల్గొన్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును వినిమోగించుకోవాలన్నారు. సి విజల్‌ని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి డౌన్‌లోడ్ చేసుకోవాలని, యువతకు అవగాహన కల్పించి డౌన్‌లోడ్ చేయించాలని అన్నారు. డబ్బు, ఏలాంటి ప్రలోబాలకు లొంగకుండా నైతికతతో ఓటు వేయాలన్నారు. డబ్బు ప్రభావం లేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టే సామాజిక బాధ్యతను ప్రతి ఒక్కరు సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్, డిఆర్డీఓ విద్యాచందన, డిడబ్ల్యువో సుమ, జిల్లా వ్యవసాయాధికారిణి విజయనిర్మల, జిల్లా సహాకార అధికారిణి విజయకుమారి, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అర్ధనారీశ్వరి దేవి అలంకారము, సూర్యనమస్కారములు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** దసరా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములలో భాగంగా 5వ రోజు శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు అమ్మవారు శ్రీ అర్ధనారీశ్వరి దేవి అలంకార రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దేవత అనిల్‌కుమార్, కోశాధికారి కొత్తమాసు హేమ సుందరరావు, ఉపాధ్యక్షులు గోళ్ళ భాస్కరరావు, బిజ్జల ఈశ్వర్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరశెట్టి పూర్ణచందర్‌రావు, మద్ది వెంకట వీరభద్రరావు, సహాయ కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసరావు, అనుమోలు రమేష్, యర్రమళ్ళ సుదర్శన్‌రావు పాల్గొన్నారు.

# ఖమ్మంలో సినీ తార కావ్యకళ్యాణ్ సందడి





**ప్రభాతవార్త ఖమ్మం అక్టోబర్ 19 :** ఖమ్మం నగరం నందు ప్రముఖ సినీతార కావ్యకళ్యాణ్ స్వహస్తాలతో గురువారం మొట్టమొదటి జ్యువెలర్స్ ఫ్యాక్టరీ ఔట్లెట్ నూతన బ్రాంచి ని లాంచనంగా ప్రారంభించారు. వైరా రోడ్‌లో ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా నిర్మించిన బ్రాంచి శాఖను బలగం సినీతారను ప్రత్యేకంగా ఆహ్వానించి ఆమె చేతుల మీదుగా ప్రారంభింప చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యత మన్నికకు ముకుంద జ్యువెలర్స్ నిదర్శనమని సూచించారు. ఖమ్మం గుమ్మంలో వ్యాపార అభివృద్ధికి దోహదపడుతూ వినియోగదారులు ప్రోత్సహించాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పోటీ ప్రపంచంలో ముకుంద జ్యువెలర్స్ బ్రాంచి ని ఆదరించి వ్యాపార రంగంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు. బ్రాంచి ప్రారంభం సందర్భంగా సంస్థ ప్రతినిధులు నికితరెడ్డి, దాచేపల్లి కృష్ణ మాట్లాడుతూ ఆఫర్లను ప్రకటించారు. వినియోగదారులు ఎంత బంగారం కొంటే అంత వెండి ఉచితంగా అందచేయడంతో పాటు, మేకింగ్ చార్జస్ కూడా మినిహాయిస్తు, వి.ఎ.2-12% వెసులుబాటు కల్పించిన విధంగా పొందవచ్చని తెలిపారు. ఈ ఏడాది మార్చి 9వతేదీన హైదరాబాద్ లోని కేపిహెచ్ నందు స్థాపించిన మొదటి బ్రాంచి ఊహించినదానికన్నా ఎక్కువ సక్సెస్ కావడంతో ఖమ్మంలో మరో బ్రాంచిని ఏర్పాటు చేశామన్నారు. త్వరలో మరెన్నో బ్రాంచిలను ప్రారంభించడానికి కృషి జరుగుతుందని ప్రోత్సహిస్తున్న కస్టమర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో సినీతార కావ్యకళ్యాణ్ వివిధ ఆభరణాలను ప్రదర్శించి కస్టమర్లతో సందడి చేశారు.

## రెజొనెన్స్ కళాశాలలో అంబురాన్నంటిన బతుకమ్మ సంబురాలు



**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 19, ప్రభాతవార్త ః** ఖమ్మం నగరంలోని రెజొనెన్స్ జూనియర్ కళాశాలలో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు తీరొక్క పూవులను బతుకమ్మగా పేర్చి వాటిని ఒక చోట చేర్చి వాటి చుట్టూ తిరుగుతూ ఆట, పాటలతో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు ఆర్వీ నాగేంద్ర కుమార్, శ్రీదర్‌రావులు మాట్లాడుతూ.... బతుకమ్మ అనేది మన తెలంగాణ రాష్ట్ర సంస్కృతిలో భాగమని ఈ పండుగని ప్రాచీన కాలం నుండి సాంప్రదాయకంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ పండుగ ఒకరి మధ్య ఒకరికి స్నేహభావాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడు తుందనీ, ఈ తరం విద్యార్థులకు మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల గౌరవం, అవగాహన కలిగించుటకు ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహిసున్నామని తెలిపారు. బతుకమ్మ పండుగ అనేది ప్రకృతిని ఆరాధించే పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నీలిమ, క్రిష్ణవేణి, ప్రిన్సిపల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డి, శాంతి, అధ్యాపకులు పాల్గొన్నారు.




# రుణమాఫీ కోసం రైతుల నిరీక్షణ

**-అశ్వాపురం సొసైటీలో 1084మంది,,నెల్లిపాక సొసైటీలో 716మంది ఎదురుచూపులు**

అశ్వాపురం,అక్టోబర్19,ప్రభాతవార్త. రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ చివరినాటికి పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేస్తామన్న కేసీఆర్ లక్ష్యం నెరవేరలేదు.మండలంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏపిజివిబి,డిసిసిబితో పాటు రెండు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు వున్నాయి.బ్యాంకులలో కాకుండా కో ఆపరేటివ్ సొసైటీలను పరిశీలిస్తే,అశ్వాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోవున్న 2934మంది సభ్యులలో 1850మందికి 5కోట్ల 82లక్షల రుణమాఫీ కాగా,1084మంది రైతులకు 6కోట్ల రూపాయలు రుణమాఫీ కావాల్సి వుంది.మండలంలో అతిపెద్ద సాగునీటివనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు ఆయకట్టు కింద ఏర్పడిన నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 1320మంది సభ్యులలో 604మందికి 1,54,06,827రూపాయలు రుణమాఫీ వర్తించగా ఇంకా 716మంది సభ్యులు 2కోట్ల 97లక్షల రూపాయలు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు.రెండు సంఘాల సభ్యులు ప్రభుత్వం నుండి వచ్చే కొత్తలిస్టుల కోసం వడిగాపులు కాస్తున్నారు.ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో రుణమాఫీ కష్టమేనని సంఘసభ్యులు దిగాలు చెందుతున్నారు.




## ఈ నెల 21న దసరా అడ్వాన్స్, లాభాల వాట చెల్లింపునకు నిర్ణయం

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ వి. ప్రభాకర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 19 :*



ఈ నెల 21న సింగరేణి కార్మికులకు లాభాల వాట, దసరా పండుగ అడ్వాన్స్ కలిపి ఇచ్చేందుకు ఎలక్షన్ కమీషన్ నుంచి యాజమాన్యం గ్రీన్ సిగ్నల్ వచ్చిందని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ వి. ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన గురువారం ఏరియా కేసీహెచ్‌పీ గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికుల కష్టానికి ప్రతిఫలం లాభాల వాట అందనుందన్నారు. యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రత్యేక చొరవ తీసుకుని అన్ని అడ్డంకులను తొలగించి ఈ నెల 21న కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా కృషి చేయడం జరిగిందని అన్నారు. కొన్ని శక్తులు ఎలక్షన్ కమీషన్‌ను ఆశ్రయించి లాభాల వాట రాకుడా అడ్డుపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు అబ్దుల్ రవూఫ్, వీరభద్రయ్య, కాపా శివాజీ, సీహెచ్‌వీ రెడ్డి, వర్మ, కృష్ణ, అశోక్, శ్రీనివాస్, రామారావు, బాలాజీ, రాజబాబు, శంకర్, సుధాకర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి ప్లాంట్‌లో బతుకమ్మ సంబురాలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 19 :*



మణుగూరు మండలంలోని భద్రాద్రి థర్మల్ విద్యుత్ స్టేషన్ (బీటీపీఎస్) నందు సీఈ బి. బిచ్చన్న ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. అందమైన బతుకమ్మలతో పిల్లాపాలతో ఆటలు ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు, శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీం వర్ధంతి నిర్వహించాలి

**ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గౌరి నగేష్**

*పినపాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త*



ఆదివాసీలు తమ హక్కుల సాధన కోసం కొమరం భీం పోరాట స్పూర్తిని ఆదర్శంగా తీసుకుని పోరాడాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గౌరి నగేష్ అన్నారు. మండల పరిధిలోని జానంపేటలో గురువారం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన కొమరం వర్ధంతిని అక్టోబర్ 27న గ్రామగ్రామన నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు దుబ్బ గోవర్ధన్, నర్సింహారావు, ఈసం భవతి, శంకర్, రమేష్, జోగయ్య వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అధికార బీఆర్ఎస్ పార్టీ వారిపై చర్యలు తీసుకోవాలి

**-పినపాక ఏఆర్వోకు బీజేపీ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 19 :*



మణుగూరు మండలంలో బీఆర్ఎస్ వాల్ పోస్టర్లు ఎక్కడ చూసిన దర్శమిస్తున్నాయని వాటిని వెంటనే తొలగించాలని, ప్రతి బూత్ ఏరియాలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు ప్రారంభించి ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని అధికార బీఆర్ఎస్ పార్టీ వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరు మండల, పట్టణ బీజేపీ నాయకులు గురువారం పినపాక ఏఆర్వో రాఘవరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. మండలంలో ఎన్నికల కోడ్ నియమావళి ధిక్కరిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వారిపై తక్షణమే ఎలక్షన్ కమీషన్ చర్యలు తీసుకోవాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పున్నం బిక్షపతి, లింగంపల్లి రమేష్, బీర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లాభాల వాటా చెల్లించకుంటే సమ్మె చేస్తాం

**-మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్19 : సింగరేణి కార్మికులకు ఎలక్షన్ కోడ్ పేరుతో నిలిపివేసిన లాభాల వాటా వెంటనే చెల్లించాలని లేని పక్షంలో సమ్మె చేస్తామని ఏఐటీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీ వద్ద జరిగిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఈ నెల 16న లాభాల వాటా చెల్లిస్తామని ఇప్పటికే ప్రకటించారని, అయినప్పటికీ ఎలక్షన్ కోడ్ పేరుతో ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు, ఎన్నికల కోడ్‌లు లాభాల వాటా చెల్లింపునకు అడ్డంకి కాదన్నారు. సింగరేణి కంపెనీ ఈ నెల 20, 21న చెల్లించకుంటే యావత్ సింగరేణి వ్యాప్తంగా సమ్మె చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లెల రామనర్సయ్య, మేకల ఈశ్వర్, ఆవుల నాగరాజు, శ్రీనివాసరావు, ప్రతాప్, హనుమంతు, శివ, కృష్ణ మూర్తి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన పాయం

*అశ్వాపురం,అక్టోబర్19,ప్రభాతవార్త.*



పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం మండలంలో బుధ, గురువారాల్లో మృతి చెందిన పార్థివదేహాలను సందర్శించి నివాళులు అర్పించారు.మల్లెలమడుగులో బుధవారం మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవరపు వెంకటయ్య పార్థివదేహంపై పాయం కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు.మల్లెలమడుగులోనే ఇటీవల మృతిచెందిన వల్లా వెంకటరమణ కుటుంబసభ్యులను పరామర్శించారు.అనంతరం మండలకేంద్రంలోని కాలువబజార్‌లో గురువారం మృతిచెందిన కేశని కుమారస్వామి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి మృతుని కుటుంబసభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి,మొండికుంట ఎంపిటీసీ కమటం నరేష్,ముత్తినేని వాసు,ఒరుగంటి రమేష్‌బాబు, వేములపల్లి రమేష్,అన్నారావు వీరన్న,నరదాసు భాస్కర్,గద్దల వెంకన్న, గొల్లపల్లి నరేష్‌కుమార్,ఐలపాక వరప్రసాద్,ఇసంపల్లి అశోక్,శెట్టిపల్లి శేఖర్,మంచు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులకు దూరంగా ఉండాలి

**సిఐ శివప్రసాద్**

*పినపాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త*



ఆదివాసీ గిరిజనులు అభివృద్ధి కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఇ.బయ్యారం సిఐ శివప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో వలస గిరిజనులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సంఘ విద్రోహ శక్తులు, అసాంఘీక శక్తులకు ఏ ఒక్కరు సహకరించరాదన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో జరిగే అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అటువంటి వారికి సహకరించి ఆశ్రయం ఇవ్వవద్దని సూచించారు. ప్రజలకు శాంతి భద్రతే లక్ష్యంగా పోలీసులు సేవలు అందిస్తున్నారన్నారు. ప్రజలకు ఎపుడు ఎలాంటి ఆపద ఎదురైనా డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ఆ దిశగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా మూఢ నమ్మకాలను విడనాడనాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాద్రోహులను నమ్మకండి : సూజాత



ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్19, ప్రబాతవార్త:
నమ్మి ఓటు వేసిన ఓటరుల నమ్మకాన్ని వమ్ముచేసి వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మారీ మరో సారి మీ ముందకు వస్తున్న ప్రజాద్రోహులను మరోసారి నమ్మి ఓటు వేయవద్దని వైఎస్ఆర్‌టీపీ జిల్లా కోర్డినేటర్,ఇల్లందు అభ్యర్థి బనోత్ సూజాత ఇల్లందు నియోజకవర్గ ఓటరులకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.పార్టీ అదినేయత్రి షర్మిల తండ్రి వైఎస్ఆర్ పాలననుతిరిగి ప్రజలకు అందించాలనే లక్ష్యంతో వైఎస్ఆర్‌టీపీని స్థాపించిందన్నారు.పార్టీ స్థాపించిన నాటీ నుంచి తెలంగాణలో ప్రజాదారపోందిందన్నారు.దాదాపుమూడు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజలు అనుభవిస్తున్న కష్ట,నష్టలను గురించి తెలుసుకోని వారి సమస్యలను పరిస్కరించాలంటే తాముఅసెంబ్లిలో అడుగు పెట్టాలని నిర్ణయించుకోని రాష్ట్ర వ్యాపితంగ 119 నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఉమ్మడి అంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ నేడు మన మధ్య లేకపోయిన అయన ప్రవేశపెట్టిన సంక్షమే పథకాలను నేటికిప్రజల గుండెల్లో నిలిపోయి ఉన్నాయన్నారు.అదే నమ్మకంతో తాము పోటీలో ఉన్నుమాని ప్రజలు తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలోఐదు మండలాల అధ్యక్షులు,బాలాజీనాయక్,సత్తిరెడ్డి,నరేష్‌నాయక్,వీరానాయక్,పట్టణ అధ్యక్షుడు మేకల రాజేష్‌నాయక్,సీనియర్ నాయకులు రాములు,ఆశోక్,మథార్బీ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూం పేరిట మోసం చేసిన కేసిఆర్



మహబూబాబాద్‌టౌన్, అక్టోబర్19, ప్రభాతవార్త
గత ఎన్నికలకు ముందు డబుల్‌బెడ్‌రూం ఇల్లు ఇప్పిస్తానని సిఎం కేసిఆర్ అధికారంలోకి రాగానే ఆ ఊసే ఎత్తకుండా రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశాడని బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. పల్లెపల్లెకు బిజెపి.. ఇంటింటికి ప్రజా ఆశీర్వాద యాత్రలో గురువారం డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పరిశీలించారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పేరుతో గత ఏనిమిదేళ్లుగా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు సగం ఇళ్లను మాత్రమే నిర్మించారని అవి కూడా నాణ్యత లోపించి ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. గృహలక్ష్మి పేరుతో ఆయా నియోజకవర్గాల నాయకులు తమ అనుచర వర్గానికే పథకాలు కేటాయించి సామాన్య ప్రజలకు మోండిచెయి చూపించారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:
నవంబర్1వ తేదిన ఇల్లందులో జరుగనున్న ఆశీర్వద సభకు బారిసంఖ్యలో తరలి విజయ వంతం చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కోరారు. రానున్న అసెంబ్లి ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్‌పార్టి సీనియర్ నాయకులు ఆంగోత్ శ్రీకాంత్, మూలమధుకర్‌రెడ్డి,లతో కలిసి పర్యటించి సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఇతర నాయకులతో సమావేశమైనారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు రానున్న అసెంబ్లి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టి ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థి బాణోత్ హరిప్రియనాయక్ గెలుపుకు ప్రతి ఒక్కరు కలిసి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. నవంబర్1వ తేదిన ఇల్లందులో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు కార్యకర్తలు, నాయకులు, ప్రజలు భారిసంఖ్యలో తరలి సభను విజయవంతానికి కృషి చేయాలన్నారు.

## పండగ అడ్వాన్స్, లాభాలవాటాను 21న చెల్లించాల్సిందే

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికులకు చెల్లించాల్సిన లాబాల వాటా, పండగ అడ్వాన్స్‌లను ఈ నెల 21వ తేదీన చెల్లించాలని లేని పక్షంలో టొకెన్ సమ్మెకు సిద్దమని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్‌లు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన చెల్లించాల్సిన లాబాల నుంచి 32 శాతం వాటాను చెల్లించాల్సి ఉండగా అదే విధంగా పండగ అడ్వాన్స్ చెల్లించాల్సి ఉండగా ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిలిపివేయదలిచారన్నారు. యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల్లో లబ్ధిచేకూర్చేందుకే కార్మికులకు చెల్లింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఈ క్రమంలోనే ఈ నెల 21వ తేదీన చెల్లిస్తామని ప్రకటించిన యాజమాన్యం చెల్లించని పక్షంలో టొకెన్ సమ్మెకు కార్మికులు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## ఆదివాసీ,గిరిజనుల సత్తా చాటుతాం : ఎస్టీ సంఘాల ఐక్యవేదిక



ఇల్లందు,అర్బన్ ఆక్టోబర్19, ప్రబాతవార్త:
పాలక ప్రభుత్వాలు ఆదివాసీ,గిరిజనులకు చెందాల్సిన హక్కులు,సంపదనఉ దోచుకుంటున్నయని ఎస్టీ సంఘాల ఐక్యవేధిక సంఘం నాయకులురమణా లక్ష్యమ్య,రాజేష్‌నాయక్‌లు అన్నారు.గురువారం పెన్సనర్స్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.అన్ని పార్టీలు అగ్రవర్ణల అదుపులో ఉన్నయని ఈ పార్టీల నుంచి పోటీ చేసే అభ్యర్థులైన ఎస్టీ వర్గానికి చెందిన వారు వారి అధీనంలో పని చేస్తున్నట్లు ఆరోపించారు.పాలక ప్రభుత్వాలు రాజ్యంగ ఎస్టీలకు కలిపించిన హక్కులను,చట్టాలను కాలరాస్తుంటే నోరు మోదపటం లేదన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ బిసి కులాలనుఎస్టీ జాబితాలో చేర్చాలని చూస్తున్నరని ఇదే జరిగితే ఎస్టీలకు నష్టపోవాల్సి వస్తుందన్నారు.దీన్ని అడ్డుకునేందుకు ఎస్టీ సంఘాల ఐక్యవేధిక ధ్వార రాష్ట్రవ్యాపితంగ 12 ఎస్టీ సియోజకవర్గాల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు.దీంతో పాటు మైదాన ప్రాంతంలో సైతం పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఇందుకుఆదివాసీ, గిరిజన,ఎస్సీ,బీసీ సోదరలు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఉపేందర్ ,సత్యనారయణ, బద్రినాయక్,కన్నయ్య, రామచంద్రు, దుర్గారావు వీరభద్రం,బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదాబ్ పరివార్ అభ్యర్థిగా పోటీ చేస్తా : జార బిక్షం



ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్19, ప్రబాతవార్త:
ఇల్లందు నియోజకవర్గం నుంచి ఆదాబ్ పరివార్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు రిటైడ్ సీఐ జార బిక్షం తెలిపారు.ఈ మేరకు గురువారం పాత బస్టాండ్‌వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ,ఉద్యోగ సమయంలో తాను ప్రజా సేవ చేయలేకపోయ్యాని అ కోరిక తీర్చుకునేందుకు రాజకీయాల్లోకి వస్తున్నట్లు తెలిపారు.ప్రజా సేవపై మక్కువ ఉన్నందునే తాను ఓ విద్యార్థి మేథావి ఏర్పాటు చేసిన ఆదాబ్ పరివార్ నుంచి పోటీ చేస్తున్నట్లుతెలిపారు.సీఐగా తనకు నియోజకవర్గ వ్యాపితంగ ఉన్న పరిచాయులు,అభిమానులు ఆదరిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.




## సీఎం సభాస్థలిని పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యే



ఇల్లెందు రూరల్,ప్రభాతవార్త:
ఈ నెల 30వ తేదీన ఇల్లెందులో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు ముంఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్న నేపథ్యంలో ఇల్లెందులోని పలు ప్రాంతాలలో సభకు అనుకూలమైన స్థలాపరిశీలనలను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభకు వేలాదిగా ప్రజలు తరలివచ్చే నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా సభాస్థలాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో బొజ్జాయి గూడెం, లలితాపురం సమీపంలోని మైదానాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, శీలం రమేశ్, ప్రమోద్ ఉన్నారు.

## దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
ఇల్లెందు పట్టణంలోని 20వ వార్డు స్టేషన్ బస్తీలో కొలువుదీరిని దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలను నిర్వహించిన చైర్మన్ అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన



కార్యక్రమాన్ని ప్రారంభించారు. నవరాత్రుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించే క్రమంలో అమ్మవారి ఆశీస్సులు అందరికి ఉంటాయని అన్నారు. ఈ పూజాకార్యక్రమాల్లో కొక్కు నాగేశ్వర్‌రావు, మొగిలి లక్ష్మి, అంకెపాక నవీన్ కుమార్, కోటయ్య, సూర్యనారాయణ, నభి, పాష పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ కౌన్సిలర్

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని 22వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ బదావత్ సరోజ, మరో మది కుటుంబాలు గురువారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకు న్నాయి. జట్పీచైర్మన్ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, జట్పీచైర్మన్ కోరం కనకయ్య కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరం కనకయ్య గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.

# ఖమ్మం నగర ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారు

**-ప్రభుత్వం చేసిన మంచి ప్రజలకు తెలుసు - నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ**

**-9 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమం, అభివృద్ధి పొందని గడప లేదు**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరం 27వ డివిజన్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ పాలడుగు పాపారావు ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సమ్మేళనంలో ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ఖమ్మం నగర ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని, మనకు ఓట్లు వేయాల్సిందే ప్రజలు అని, ప్రభుత్వం చేసిన మంచి వారికి తెలుసు అని అన్నారు. మనం చేయాల్సింది ఇంటింటికి వెళ్లి చేసిన అభివృద్ధిని వివరించి ఓటు అడిగితే చాలు అని అన్నారు. గడిచిన 9 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమం, అభివృద్ధి పొందని గడప లేదన్నారు. మన సంక్షేమమే మనకు శ్రీరామ రక్షగా నిలుస్తుందని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన, ఏన్ని అవరోధాలు సృష్టించినా అంతిమ విజయం మనదే అని స్పష్టం చేశారు. మనం కలసికట్టుగా పని చేసి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంను అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, అన్ని నియోజకవర్గాల సమన్వయకర్త ఆర్‌జేసీ కృష్ణ, ధనాల శ్రీకాంత్, పాలడుగు పాపారావు, వినోద్ పటేల్, గరికపాటి వెంకటేశ్వరరావు, మాటూరి లక్ష్మీనారాయణ, తిరపయ్య, దోన్వాన్ రవి, దడాల రఘు, యర్రా అప్పారావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ మీడియా సేవలు ఎన్నికల్లో ప్రభుత్వం వాడుకోవాలి

## -ఖమ్మం డిపిఆర్ఓకి వినతి



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ కంద్రాల్లో వార్తలు కవరేజ్ చేయుటకు డిజిటల్ మీడియా సేవలు ప్రభుత్వం వినియోగించుకోవాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిజిటల్ మీడియా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ముళ్ళ పాటి రామారావు, మందా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందరర్భంగా గురువారం ఖమ్మం జిల్లా డిపిఆర్ఓ ఎస్‌కే.గౌస్‌ను డిజిటల్ మీడియా అసోసియయేషన్ ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి పౌరసమాజానికి వారధిగా డిజిటల్ మీడియా పనిచేస్తుందని గుర్తు చేశారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు డిజిటల్ మీడియా ఎప్పటికప్పుడు ప్రచారం చేస్తూ పౌర సమాజం ఎదుర్కొంటున్న సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలియజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో డిజిటల్ మీడియా సేవలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని వారు కోరారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వీటన్నింటి నేపథ్యంలో డిజిటల్ మీడియా సేవలు ప్రభుత్వం ఖచ్చితంగా ఉపయోగం అవసరముంటుందని వారు తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన డిపిఆర్ఓ జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డిజిటల్ మీడియా సేవలు కలెక్టర్ అవసరం ఉంటుందని తెలిపితే డిజిటల్ మీడియా సేవలు ఎన్నికల్లో ఉపయోగించుంకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డిజిటల్ మీడియా అసోసియేషన్ నాయకులు, సహాయ కార్యదర్శి అమరబోయిన ఉపేందర్, కోశాధికారి రేపల్లె నాగశేఖర్, సభ్యులు చింత కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి పోలేదు, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతాం

**-బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం**

**-మంత్రి పువ్వాడ సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్న మాజీ కార్పొరేటర్ లక్ష్మీ సుజాత రవి కాంత్**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

కాంగ్రెస్ నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు మా ప్రమేయం లేకుండా బలవంతంగా కాంగ్రెస్ కండువా కప్పి ఫోటోలు తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం హేయమైన చర్య అని మాజీ కార్పొరేటర్ ఉట్కూరి లక్ష్మీ సుజాత రవికాంత్ ధ్వజమెత్తారు. ఖమ్మం నగరం డివిజన్‌లో జరిగిన సమావేశంలో వద్దకు వచ్చి మంత్రి పువ్వాడ సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురువారం సాయంత్రం మా అనుమతి లేకుండా ఇంట్లోకి వచ్చి తమ వెంట తెచ్చుకునన కండువాలు మెడలో వేసి ఫోటోలు తీయడం సిగ్గు చేటన్నారు. కనీసం మా అనుమతి కూడా అడగకుండా ఇలా దౌర్జన్యంగా పార్టీలోకి బలవంతంగా ఎందుకు తీసుకోవడం అని ఆవేదన వ్యక్తం చేశారు. తాము పార్టీలోనే కొనసాగుతున్నామని స్పష్టంగా చెప్పినప్పటికీ బలవంతంగా చేర్చుకోవడం పెద్ద మనిషి హోదాలో ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ఇలా చేయడం పద్ధతి కాదని హితవు పలికారు. మేము బీఆర్ఎస్ పార్టీలో గౌరవంగా కొనసాగుతున్నామని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని, ఇక ముందు కూడా చేస్తామని స్పష్టం చేశారు. దయచేసి తప్పుడు ధోరణిలో మా పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇలాంటి బలవంతపు చేరికలు చేయొద్దు అని సూచిస్తున్నామని చెప్పారు. పువ్వాడ అజయ్ కుమార్ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పని చేసి గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే గొంగిడి హ్యాట్రిక్ విజయం ఖాయం

మోటకొండూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :

రానున్న శాసనసభ ఎన్నికల్లో ఆలేరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి ప్రజల ఆశీస్సులతో ఆలేరు నియోజకవర్గంలో 50వేల మెజార్టీతో చరిత్ర తిరగరాయడం ఖాయమని మోటకొండూర్ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు బొట్ల ప్రశాంత్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ .. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే పనితీరుపై సానుకూలంగా ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా ఒక సైనికుల్లా పనిచేసి ఆలేరులో జరిగిన అభివృద్ధిని కేసీఆర్ సంక్షేమ పథకాలను ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వివరించాలని కోరారు. సంక్షేమ అభివృద్ధిని చూసే ప్రజలు సునీతమహేందర్‌రెడ్డిని రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు.




## గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు





అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు గురువారం భక్తులకు శ్రీ గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా గుర్రాలచెరువు గ్రామ సమీపంలో వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ ఆలయం వద్ద అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో దర్శన మివ్వగా అమ్మవారిని కరెన్సీ నోట్‌లతో అలంకరించారు. వీటితో పాటు రామాలయం వద్ద, వేదాంతపురం అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవాలయంలో పలు రూపాల్లో అమ్మవార్లు దర్శనమివ్వగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం బతుకమ్మ ఆట పాటలతో మహిళలు అలరించారు.

## అజయ్ గెలుపును ఆకాంక్షిస్తూ అజయ్ సతీమణి విస్తృతప్రచారం



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ విజయాన్ని ఆకాంక్షిస్తు ఖమ్మం నగరంలో 53వ డివిజన్ కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య ఆధ్వర్యంలో డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి అజయ్‌కుమార్‌ని గెలిపించాలని మంత్రి సతీమణి పువ్వాడ వసంత లక్ష్మీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలుపై, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి మెనిఫెస్టోను వివరించారు. ఖమ్మంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించి అభివృద్ధి పనులు కొనసాగే విధంగా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న గులాబీ శ్రేణులు

గుండాల ప్రభాతవార్త:

వైరుధ్యాలు వదిలారు గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో దూసుకుపోతున్నారు. ఆలేరు నియోజకవర్గంలో వివరాల్లోకి వెళితే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన బూడిద బిక్షమయ్య గౌడ్ ప్రస్తుతం టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిలు వైరుధ్యాలను పక్కనపెట్టి ఒకే పార్టీలో ఉండడంతో బిఆర్ఎస్ కార్యకర్తల్లో నయా జోష్ నింపి తరహాలో విపక్షాల ఎత్తులకు పైఎత్తుల వేస్తూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎక్కడ ఎవరిని ఏ సమయంలో సహాకారం తీసుకోవాలో పక్కా ప్రణాళికతో కార్యకర్తలకు దిశ దిశ నిర్ధేశించి ఎప్పటికప్పుడు స్పష్టమైన అప్రమత్తం చేస్తున్నారు. విపక్ష పార్టీల నేతల ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ గత తొమ్మిదేళ్ల పరిపాలనలో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా అంకురార్పణ చేసినసంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి తిరుగులేని విజయం సాధించే దిశగా ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్‌లు ప్రచారం ముందుకు పోతున్నారు. ఇదిలా ఉంటే ఇటీవల వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులకు, కార్యకర్తలకు పాత బిఆర్ఎస్ కార్యకర్తల మధ్య కొత్త పాత లేకుండా ప్రచారంలో దూసుకుపోయేలా ప్రచార హస్తాలు సిద్ధం చేశారు.




# రైతులు దశల వారీగా మార్కెట్‌కు ధాన్యాన్ని తరలించాలి...

### పంట మార్పిడితోనే అధిక దిగుబడి

*కారేపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త :*

రైతులు దశల వారీగా పండించిన ధాన్యాన్ని మార్కెట్‌కు తరలించాలని మార్కెట్ కమిటీ సిబ్బంది ఎస్‌కె మునీర్ అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమీటీ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం కారేపల్లిలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు ఇతర అంశాలపై గోడ పత్రికను ఆవిష్కరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మునీర్ మాట్లాడుతూ.... నాణ్యత ప్రమాణాలు పంటల మార్పిడి విధానం పాటించడం ద్వారా అధిక దిగుబడి పెరగడమే గాక, భూసారం సైతం దెబ్బతినకుండా రైతుకు లాభాని చేకూరుస్తుందని అన్నారు.



2023-24సీజన్‌లో వరి ధాన్యం క్వింటాకు కనీసం మద్దతు ధర గ్రెడ్ ఏ రకం రూ. 2,203, సాధారణ రకం రూ. 2,183గాను ఉందన్నారు. కొనుగోలులో ఉన్న ఇబ్బందులను మార్కెట్ రేట్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులందరూ ఒకేసారి ధాన్యంను మార్కెట్‌కు తీసుకురాకుండా దశలవారీగా తెచ్చినచో రైతులకు మద్దతు ధర లభిస్తుందని అన్నారు. పంట నూరిపిడి అయిన తర్వాత గింజలను ఆరబెట్టకపోతే తెగులు సోకి రంగుమారి పంట నాణ్యత తగ్గే ప్రమాదం ఉందన్నారు. ఒక రకానికి చెందిన ధాన్యాన్ని మరొక ధాన్యంతో మిక్సింగ్ చేయవద్దని పొలం వద్దనే సరైన గ్రెడింగ్ చేయాలని సూచించారు. రైతులు మార్కెట్‌లో విక్రయించుటకు వచ్చినప్పుడు వ్యవసాయ శాఖాధికారులు దయచేసి ధృవీకరణ పత్రం, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు పాసు పుస్తకం మొదటి 2పేజీలు, ఆధార్ కార్డు తీసుకురావాలన్నారు. జిన్నింగ్ మిల్లు సైతం ప్రారంభమవుతుందని రైతులందరూ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# ఐక్యతతో పనిచేసి గెలుపు సాధిద్దాం....

### ప్రజాప్రతినిధుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్

*కారేపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :*

బీఆర్ఎస్‌ను 3సారి అధికారంలోకి వచ్చేందుకు ఐక్యతతో కలిసి పనిచేసి గెలుపు సాధిద్దామని మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ గురువారం పేర్కొన్నారు. కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్‌లో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులతో సమావేశం పార్టీ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బానోత్ మదన్‌లాల్ మాట్లాడుతూ..... ఎన్నికల ప్రచారాన్ని ప్రజా ప్రతినిధులుగా ముందుకు పోవాల్సిన బాధ్యత





మీపై ఉందన్నారు. అరమరకలు లేకుండా పని చేద్దామని బీఆర్ఎస్‌ను గెలిపించుకోవడటం ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజాప్రతినిధుల ద్వారా అమలు జరుపుకోవచ్చన్నారు. సమస్యలుంటే నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంపీ నామా నాగేశ్వరరావుకు విన్నవించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్‌ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగిలాల్, సర్పంచులు, సంఘం అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, దివ కమిటీ సభ్యులు బానోత్ కుమార్, సీనియర్ నాయకులు తోటకూరి పిచ్చయ్య, మాలోత్ కిషోర్, సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# జిల్లా డిసిసిబి వైస్‌చైర్మన్ 'దొండపాటి' రాజీనామా

### -ఖమ్మంపాడు సర్పంచ్ దొండపాటి రుక్మిణమ్మ కూడా

*మధిర,అక్టోబర్19ప్రభాతవార్త*

జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంక్ వైస్‌ఛైర్మన్,డైరెక్టర్ దొండపాటి వెంకటేశ్వరరావు తన పదవికి బిఆర్ఎస్‌పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు గురువారం ప్రకటించారు. ఈమేరకు డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్యకు లేఖను పంపినట్లు ఆయన తెలిపారు. ఈయనతో పాటు ఈయన సతీమణి ఖమ్మంపాడు గ్రామసర్పంచ్ దొండపాటి రుక్మిణమ్మ కూడా సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఖమ్మంపాడు గ్రామంలో ప్రజలకు, సొసైటీ ఛైర్మన్‌గా రైతులకు తమను నమ్మి గెలిపించినందుకు



బాధ్యతాయుతమైన సేవలను అందించామన్నారు. అలాగే గ్రామంలో మౌళికవసతుల కల్పనలో ఎక్కడా రాజీపడకుండా తాము పనిచేసామన్నారు. గడిచిన కొంతకాలంగా మధిర ప్రాంతంలో ఉన్న బిఆర్ఎస్ నాయకత్వం తమ పట్ల వ్యవహరిస్తున్న తీరు అనేక పర్యాయాలు తమను మనోవేధనకు గురిచేసిందన్నారు. అయినప్పటికీ జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ భరోసా ఇచ్చిన క్రమంలో పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, తమకున్న పదవులకు,ప్రజలకు బాధ్యతా యుతమైన సేవలందిస్తూ వస్తున్నామన్నారు. పరిస్థితులు మారకపోగా ఇటీవలి కాలంగా తమపట్ల నిర్లక్ష్యపు,చిన్నచూపు పరిస్థితులు ఎక్కువయ్యాయని, తమను నమ్ముకున్న పార్టీశ్రేణులకు ప్రజలకు ఈపరిస్థితులతో భవిష్యత్‌లో ఆశించిన రీతిలో బాధ్యతాయుత పాత్రను నిర్వహించలేనన్న ఆవేదనలతో పార్టీకి, తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు దొండపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. తాము పార్టీమారేందుకు ఈనిర్ణయం తీసుకోలేదని, రాజకీయాలకు దూరంగా ఉండేందుకు నిర్ణయిం చుకున్నట్లు దొండపాటి వెల్లడించారు. మధిర మండలంలో ఇంకా అనేకమంది నాలాంటి అసం తృప్త నాయకులు,ప్రజాప్రతినిధులు ఉన్నారని పేర్కొన్న ఆయన తమకు అన్నివేళలా అండగా నిలిచిన ప్రజలకు,పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

10 సంవత్సరాల పాటు బీఆర్ఎస్ పార్టీ పరిపాలనలో అభివృద్ధి శూన్యమని ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని, ప్రజల సమస్యలపై నిత్యం పోరాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలబడి పోరాడే పార్టీ సీపీయం అని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు సీపీయం పార్టీని ఆదరించి గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు డీసీసీబీ మాజీ చైర్మన్ యలమంచి రవికుమార్ పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామంలో సీపీయం పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం షేక్ హుస్సేన్‌అహ్మద్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా యలమంచి రవికుమార్, భద్రాచలం సీపీయం పార్టీ నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పులయ్యలు మాట్లాడుతూ .. బీఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమని, ఆనాడు ఎమ్మెల్యేలుగా చేసిన ముర్ల ఎల్లయ్యరెడ్డి, కుంజా బొజ్జి, సున్నం రాజయ్యలు చేసిన అభివృద్ధే కనపడుతుందని, ప్రస్తుత ప్రభుత్వం చేసింది శూన్యమని వారన్నారు. భద్రాచలం ఉమ్మడి డివిజన్‌లో కరెంటు, వైద్యం, సాగునీరు, త్రాగునీరు కోసం సీపీయం పార్టీకి చెందిన గతంలో చేసిన ఎమ్మెల్యేలు అనేక పోరాటాలు చేసి సాధించిన అభివృద్ధే తప్ప ప్రస్తుత పాలకులు చేసింది ఏమీ లేదని వారు ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో సీపీయం పార్టీని గెలిపించాలని, మిగిలిన కొన్ని అభివృద్ధి పనులు చేసే అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఓటర్లను మభ్యపెట్టేందుకు కొత్తహామీలు, కొత్త పాలసీల పేరుతో ఓటర్లను మభ్యపెట్టాలని చూస్తుందని, భద్రాచలం నియోజకవర్గ ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

## అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నేతలు



*కారేపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :*

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, కృష్ణవేణి దంపతులు, భక్త మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మండల ప్రజలపై అమ్మవారి కరుణా కటాక్షాలు, ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ దుర్గామాతను వేడుకున్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లి వెంకటేశ్వర్లు దంపతులతో పాటు భక్తులు,పూజారి వెంకటనాగసాయి ు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు

### పది మంది తహాశీల్దార్ ఎదుట బైండ్‌ఓవర్

*కారేపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :*



ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో బెల్ట్ షాపు విక్రయాలు కొనసాగిస్తే కేసులు నమోదు అవుతాయని కారేపల్లి ఎస్సై పుస్పాల రామారావు అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బెల్ట్ షాఫ్ నిర్వాహకులు 10మందిని తహాశీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు. కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో గురువారం ఎస్సై మాట్లాడుతూ.... ఎన్నికల నియమావళి ప్రకారం ఎవ్వరూ బెల్ట్ షాపులను నిర్వహించవద్దని, ఆ చట్టం ముందు అందరూ సమానమేనని, చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రౌడీషాటర్లు శాంతి భద్రతలకు విఘ్నాతం కలిగించినా, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి...

*కామేపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*

ప్రజాస్వామ్యంలో ఓటు విలువ ఎంతో ముఖ్యమైనదని ఓటు ద్వారా మంచి ప్రజాస్వామ్య దేశాన్ని రూపొందించవచ్చునని తహాశీల్దార్ సీహెచ్ సుధాకర్ గురువారం పేర్కొన్నారు. 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని భారత ఎన్నికల సంఘం సూచిస్తున్నదని తెలిపారు.ఓటే వజ్రాయుధమన్నారు.ఓటు హక్కు నమోదు చేసుకొనుటకు ఈనెల 31 వరకు గడువు ఉన్నందున అర్హులైన యువత వినియోగించుకోవాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఈఆర్ఓ ఆదర్శ్ సురభి

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*

శాసనసభ సాధారణ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్(ఈఆర్ఓ) ఆదర్శ్ సురభి ఐఏఎస్ గురువారం రామకృష్ణ విద్యాలయం, డివిజనల్ ఇంజనీర్ టీఎస్ ట్రాన్స్‌కో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎస్యూర్ మినిమం ఫెసిలిటీస్ సరిగా ఉన్నాయా లేవా అనేది పరిశీలించారు. డబల్ ఓట్స్, డిలీట్ అయినవి మళ్లీ వారి ఇంటికి వెళ్లి వెరిఫై చేయాలన్నారు. ఒకవేళ వాళ్లకి రెండుచోట్ల ఓటు డిలీట్ అయితే టైం తక్కువగా ఉన్నందున తొందరగా ఎఫ్6 అప్లై చేయాలని అన్నారు. కొత్తగా పెళ్లయిన అమ్మాయిలకి ఓటు ఉందా లేదా అనేది ఇంటికి వెళ్లి వెరిఫః చేయాలన్నారు. ఒకవేళ వాళ్లకి ఓటు లేకపోతే ఫామ్ సిక్స్ తీసుకొని ఓటు అప్లై చేయించాలని బీఎల్ఓలకి చెప్పారు. యాడ్, డిలీషన్ చేసే ముందు ఒకసారి వెరిఫై చేయాలన్నారు. బిఎల్ఎస్ వెరిఫై చేసిన తర్వాత దానిని సూపర్వైజర్ ఆఫీసర్ మళ్ళీ వెరిఫై చేసి కన్ఫర్మ్ చేయాలని అన్నారు. డబుల్ ఓట్స్ డిలీట్ ఓటరును ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌లో నేమ్‌తో చెక్ చెసి కన్ఫర్మ్ చేయాలని బీఎల్ఓలకి, సూపర్వైజర్ ఆఫీసర్‌లకి చెప్పారు.

# ఐదు వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసి రైతులను ఆదుకోండి

**- నెర్రలు బాసి ఎండిపోవడానికి సిద్ధంగా ఉన్న వరి పంట రైతుల ఆవేదన**

*కల్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

పాలేరు రిజర్వాయర్ నుండి కనీసం ఐదు వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసి నెర్రలు బాసి ఎండిపోవడానికి సిద్ధంగా ఉన్న వరి పంటకు ఒక తడి నీరు ఇచ్చి కాపాడాలని కల్లూరు మండల రైతులు, మొదట బ్రాంచ్ కెనాల్ పరిధిలోగల రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరుతున్నారు. మధిర బ్రాంచి కెనాల్ పరిధిలోని చెన్నూరు, రావికంపాడు, పెద్దకోరుకొండి, వెన్నవల్లి, తెలగవరం, చిన్నకోరుకొండి, దారుకాబంజర్, టి. వెంకటాపురం మొదలగు గ్రామాల రైతులు మధిర బ్రాంచి వెంబడి రాత్రి, పగలు గస్తీలు కట్టినా కూడా ప్రతి ఊరిలో కనీసం పది ఎకరాలు కూడా తడవలేదు. ఎకరానికి రూ.



30 వేల వరకు పెట్టుబడి పెట్టాక, ఇప్పుడు తమ కళ్ళముందే వరి పంట ఎండిపోతుంటే రైతులలో దుఃఖం పొంగిపొర్లుతున్నది. మధిర బ్రాంచికు కనీసం 800 క్యూసెక్కులు నీరు వదిలితేనే అన్ని మేజర్లకు నీరు ఎక్కుతుందని సాగర్ అధికారులకు తెలిసి ఉండి కూడా అరకొరగా కేవలం 300 నుండి 400 క్యూసెక్కుల నీరు వదిలితే ఎక్కడ ఏ మేజర్ కూడా నీరు ఎక్కలేదు. సాగర్‌లో ప్రస్తుతం 525 అడుగుల నీటి మట్టం ఉన్నది. సాగర్ డాంలో 11 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తేనే పాలేరుకు 5 వేలు క్యూసెక్కుల నీరు చేరుతుంది. ఈ వర్షాభావ పరిస్థితులలో పాలేరు నుండి ఐదు వేల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తే దిగువన ఉన్న రైతుల పంటలు కాపాడవచ్చని, ఎటు కాకుండా అరకొరగా నీరు వదిలితే ఏ మేజర్లకు నీరు ఎక్కక రైతులకు ఉపయోగం లేకుండా పోతుంది. కనీసం ఐదు రోజులైనా మధిర బ్రాంచి కెనాల్‌కు 800 క్యూసెక్కులు నీరు వదిలి పంటలు కాపాడాల్సిందిగా బ్రాంచి కెనాల్ రైతులు వేడుకొనుచున్నారు.

# రాహుల్ ప్రేలాపనలపై నామ మండిపాటు

## - రాహుల్‌వి మాయ, మోసపు మాటలు - పార్లమెంట్‌లో నోరు విప్పని వారు -ఇక్కడకొచ్చి ప్రగల్భాలా..? - వారికి ప్రజలే గుణపాఠం నేర్పుతారు.. - అభివృద్ధికి పట్టం కట్టండి.... - సండ్ర గెలుపు అభివృద్ధికి మలుపు..





*కల్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

పార్లమెంట్‌లో ఎన్నడూ తెలంగాణ గురించి కానీ, పెండింగ్ ప్రాజెక్టులు గురించి కానీ నోరు విప్పని రాహుల్‌గాంధీ, మిగతా పార్టీ వారు నేడు ఎన్నికలు రాగానే తెలంగాణకు వచ్చి మాయ, మోసపు మాటలతో ప్రజల్ని వంచిస్తున్నారని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు మండిపడ్డారు. గురువారం కల్లూరులో జరిగిన కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల పార్టీ జనరల్ బాడీ సమావేశంలో నామ కాంగ్రెస్, బీజేపీలపై కన్నెర్రజేశారు. తాను పార్లమెంట్‌లో తెలంగాణకు రావాల్సిన పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల గురించి, వివక్షత గురించి మాట్లాడితే ఆ రెండు పార్టీల వారు మద్దతుగా మాట్లాడలేదని ధ్వజమెత్తారు. అలాంటిది ఇప్పుడు ఇక్కడకు వచ్చి ఏవేవో మాట్లాడుతున్నారని, వారికి రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం నేర్పుతారని అన్నారు. దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధి తెలంగాణలో జరిగిందని, విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలు అమలుచేసిన ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కానీ ఇక్కడ ఎలా చేస్తారని నామ ప్రశ్నించారు. వారు పాలించే రాష్ట్రాల్లో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఫ్రీ కరెంట్ ఎందుకు అమలుచేయడం లేదని అన్నారు. అంతా పార్టీలకతీతంగా ఆలోచించి, అభివృద్ధికి పట్టం కట్టాలని, సండ్ర వెంకట వీరయ్యను అత్యధిక మెజార్టీతో





గెలిపించి, మరింత అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. రేయింబవళ్ళు సమిష్ఠిగా కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపి డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, రైతుబంధు జిల్లి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మూడు మండలాల నాయకులు, సర్పంచ్, జట్పీటిసి, ఎంపిటిసి, సొసైటి చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభా ప్రాంగణం పరిశీలన....

నవంబర్ 1వ తేదీన కల్లూరులోని తిరువూరు క్రాస్ రోడ్డులో గల మారుతీనగర్ ప్రాంగణంలో జరిగే సభా స్థలిని ఎంపిలు నామా నాగేశ్వరరావు, బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, సొసైటి అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు, డాక్టర్ లక్కినేని రఘు, మేకల కృష్ణ, షేక్ కమ్లి, ఎండి. ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని నియోజకవర్గాల ఎన్నికల సమన్వయకర్తగా ఆర్‌జేసీ కృష్ణ

**-అభినందనలు తెలిపిన మంత్రి పువ్వాడ**

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*

ఖమ్మం పార్లమెంట్ పరిధిలో గల అసెంబ్లీ నియోజకవర్గాల బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్తగా గుండాల(ఆర్‌జేసీ) కృష్ణని నియమిస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించారు. ఈ మేరకు గురువారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త ఆర్‌జేసీ కృష్ణ, సమన్వయ కమిటీ(వార్ రూమ్) సభ్యులుగా ఉప్పల వెంకట రమణ, ఎండి.ఖమర్, చింత నిప్పు కృష్ణ చైతన్య, పులిపాటి ప్రసాద్, చిత్తరు సింహాద్రి యాదవ్, ఆకుల మూర్తి, దోకుపర్తి సుబ్బారావు, యాతకుల భాస్కర్, బోయినపల్లి కృష్ణమూర్తి, పోలీస్ వెంకన్నలకు మంత్రి పువ్వాడ అభినందనలు తెలిపి, శాలువాతో సత్కరించారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని సీట్లు బీఆర్ఎస్ పార్టీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.




## తపాల శాఖలో ప్రతి ఒక్కరికి ఉపయోగపడే పథకాలున్నాయి

**- తపాల శాఖ సత్తుపల్లి సబ్ డివిజనల్ అధికారి ప్రవీణ్ కుమార్**



*పెనుబల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

తపాల శాఖలో ప్రతి ఒక్కరికి ఉపయోగపడే పథకాలున్నాయని తపాల శాఖ సత్తుపల్లి సబ్ డివిజనల్ అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వియం. బంజర్ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు తపాల శాఖ వారి ఆధ్వర్యంలో ధాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీస్‌లో సమాజంలో కష్టపడి పని చేసే వారి దగ్గర నుంచి వ్యాపారం చేసే వాళ్ళ వరకు, ఉద్యోగస్తులకు, అనేక వర్గాల వారికి అనుకూలమైన పథకాలు తపాల శాఖలో ఉన్నాయని వివరించారు. సేవింగ్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్, మంత్లీ ఇన్‌కం స్కీమ్, సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీం, ఈపీఎఫ్ అకౌంట్, సుకన్య సమృద్ధి యోజన అకౌంట్, నేషనల్ సేవింగ్ సర్టిఫికేట్, కిసాన్ వికాస్ పత్ర, మహిళా సమాన్ సేవింగ్స్ సర్టిఫికేట్, ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ఇలా అనేక పథకాలు సమాజంలో నివశించే ప్రతి కుటుంబానికి ఉపయోగపడే పథకాలు తపాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, కావున ప్రజలంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి ఎంపిడిఓ, ఎంపిఓ, సెక్రటరీలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనం



*తల్లాడ, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

తల్లాడలో గల శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో అందంగా తీర్చిదిద్దారు. ఆలయ నిర్వాహకులు లగడపాటి నెహ్రూ, మాధవిల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## మరోసారి ఎమ్మెల్యే సండ్రను ఆశీర్వదించండి: బండి

*కల్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త*

మరోసారి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యను ఆశీర్వదించి అభివృద్ధికి అండగా నిలవాలని ఎంపి నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డిలు కోరారు. కల్లూరులో గురువారం జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఎన్నడూ తెలంగాణ గురించి కాని, పెండింగ్ ప్రాజెక్టుల గురించి కాని నోరు విప్పని రాహుల్ గాంధీ, మిగత పార్టీ వారలు నేడు ఎన్నికలు రాగానే తెలంగాణకు వచ్చి, మాయ, మోసపు మాటలతో ప్రజలను వంచిస్తున్నారని మండిపడ్డారు. అంతా పార్టీలకతీతంగా ఆలోచించి, అభివృద్ధిక పట్టం కట్టాలని, ఎమ్మెల్యే సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించి, మరింత అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మూడు మండలాల నాయకులు, సర్పంచ్‌లు, జట్పీటిసిలు, ఎంపిటిసిలు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 1వ తేదీన కల్లూరులోని తిరువూరు క్రాస్ రోడ్డులో జరిగే సభా స్థలిని ఈ సందర్భంగా ఎంపిలు నామ నాగేశ్వరరావు, బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు పరిశీలించారు. ఏర్పాట్లు గురించి, స్థానిక పార్టీ నాయకులను అడిగి తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు.

# కందాళ గెలుపే ధ్యేయంగా కృషి చేయండి: వున్నం



*నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*
పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి గెలుపే ధ్యేయంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. గురువారం తిరుమలాపురం, మంగాపురంతండా, అప్పలనర్సింహ పురం గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీల సమావేశం జరిగింది. ఈ సమావేశాలలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు.

పాలేరు నియోజకవర్గం అభివృద్దిని నిరంతరం కాంక్షించే బిఆర్ఎస్ అభ్యర్ధి ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డిని గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లాగా పని చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశాలలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, స్ధానిక పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి సతీష్, మంగాపురంతడా గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ భూక్య సీతమ్మ, అప్పలనర్సింహపురం గ్రామ సర్పంచ్ కర్లపూడి గురవయ్య, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నల్లాని మల్లిఖార్జునరావు, నంబూరి సత్యనారాయణ, ఎస్‌కే. హుస్సేన్, భూక్య వెంకటేశ్వరరావు, కమదనపు ప్రవీణ్, తేజావత్ ధర్మ, కుక్కల సామేలు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఆశీర్వాద సభను విజయవంతం చేయండి
## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,





*కామేపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త :*
ప్రజల అందరికి అండగా ఉండి అభివృద్ధికి తోడ్పడతామని రాజ్యసభ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జీ వద్దిరాజు రవిచంద్ర, ఇల్లందు ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్డులో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మండల కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు .కొత్తలింగాల కోటమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముచ్చర్ల లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో మండల పార్టీ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. డబ్బు సంచులతో వచ్చే వారి పట్ల తస్మాత్ జాగ్రత్త అన్నారు. వారి మాయ మాటాలకు లోనై బంగారం లాంటి జీవితాలను ప్రజలు నాశనం చేసుకోవద్దు అన్నారు. ప్రజలు మరోసారి అవకాశం ఇచ్చి కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని అన్నారు. వచ్చేనెల 1న ఇల్లందులో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సిఎం కెసిఆర్ ఆశీర్వాద సభలో విరివిగా ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సభకు నియోజకవర్గ వ్యాప్తంగా 70వేల మందిని, కామేపల్లి మండలం నుండి 12వేల మందిని తరలించడం జరుగుతుందని అందుకు సంబంధించిన అన్ని చర్యలను యుద్ధప్రాతిపదికన తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో శక్తివంచన లేకుండా కృషి చేసి అభివృద్ధి చేశానని మరోసారి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే బానోతు హరిప్రియ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు నేరుగా అందించారని అన్నారు. రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను 3సారి గెలిపించేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. నవంబర్ 1న ఇల్లందులో జరిగే సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయాలని కోరారు. మండల పరిధిలోని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. కామేపల్లి మండలంలో ఎన్నడూ జరగని అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ఈ సమావేశంలోఎంపిపి బానోత్ సునీత, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, జిల్లా నాయకులు వడియాల కృష్ణారెడ్డి, కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, సర్పంచ్ జె. లూసీ, కాట్రాల రాంబాబు, బట్టు శంకర్‌నాయక్, సామ మోహన్‌రెడ్డి, కొమ్మినేని శ్రీనివాసరావు, చల్ల హరి, అజ్మీర రాందాస్‌నాయక్, కీసర విష్ణువర్దన్‌రెడ్డి, కన్నమాల రాంబాబు, గండమాల చందర్‌రావు, మంగు నాయక్, బత్తుల పుల్లయ్య, ఐతనబోయిన విఠల్‌రావు, బోడేపూడి వీరప్రతాప్, శీలం పుల్లయ్య, జల్లి రాములు, గోపి, ఆదెర్ల లక్ష్మినారాయణ, కొనకంచి శంకర్‌రావు, ఏపూరి పాపారావు, రాయల చిన్న వెంకటేశ్వర్లు, సర్పంచ్ బొడ్డు కాంతమ్మ, బానోత్ రాందాసునాయక్, ముత్యం రామకృష్ణ, గుది సూర్యం, మాజీ ఎంపిపి మాలోత్ సరిరాంనాయక్, ఎల్లమద్ది నరసింహారావు, కన్నమాల వెంకటేశ్వర్లు, మొండ్రు పుల్లయ్య, దోమల బాలశౌరి, చిప్పలపల్లి పుల్లయ్య, ముత్యం రామకృష్ణ, పుచ్చకాయల బాబు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో పత్తి పంట మద్దతు ధర పై ప్రచారం



*కామేపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో 2023-24సంవత్సరంలో ప్రభుత్వం పత్తి పంటకు ప్రకటించిన కనీస మద్దతు ధరపై గురువారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి పి. నిర్మల ఆధ్వర్యంలో సిబ్బంది కామేపల్లి, కారేపల్లి మండల పరిధిలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రచార పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. పోస్టర్లను ప్రధాన సెంటర్లలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అన్నదాత సుఖీభవ అన్నారు. మార్కెటింగ్ సీజన్ ప్రారంభం కాబోతున్నందున ప్రకటించిన కనీస మద్దతు ధరకు వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయుటకు వ్యవసాయ మార్కెట్లో, జిన్నింగ్ మిల్లులలో తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పత్తి క్వింటాకు రూ. 7,020ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు సరుకు నాణ్యతను పెంచి సరైన ధరను పొందాలని కోరారు. పత్తి అమ్మకంకు యార్డుకు తీసుకొని వచ్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, సూచనలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పత్తి పంటను సీసీఐ కొనుగోలు కేంద్రం, వ్యవసాయ మార్కెట్ కమిటీలలో అమ్ముకొని మద్దతు ధరలను పొందాలని కోరారు. సదా రైతు సేవలో వ్యవసాయ మార్కెట్ శాఖ అని స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కామేపల్లి మండలం ముచ్చర్ల, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది చాగర్ల లక్ష్మయ్య, షేక్ మున్నీర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ సమన్వయ కమిటీ జిల్లా సభ్యుడుగా యాతాకుల

*నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల జిల్లా సమన్వయ కమిటీ సభ్యుడుగా సదాశివపురం గ్రామంకు చెందిన యాతాకుల భాస్కర్ నియామకమైనారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఆధేశాల మేరకు పార్టీ జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల జిల్లా సమన్వయ కమిటీలో సభ్యుడుగా యాతాకుల భాస్కర్‌కు స్దానం దక్కింది. జిల్లా లోని అన్ని నియోజకవర్గాలలో ఎన్నికల కార్యక్రమాల సమన్వయం కోసం బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీలను నియమించింది.

## అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ



*నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*
నేలకొండపల్లి గ్రామం లోని శ్రీకనకదుర్గమాత విగ్రహం వద్ద గురువారం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ప్రారంభించారు. అలాగే, గ్రామంలో నూతనంగా స్టార్ మొబైల్స్ షోరూంను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, నాయకులు కొండా కనకప్రసాదు, లింగం యలమంద, దండా నర్సింహరావు, మోర మల్లయ్య, మోర సురేందర్, కైలాసపు వెంకటేశ్వర్లు, రవీందర్, సామాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కెప్టెన్ బంజరలో వైభవంగా కుంకుమ పూజ



*కామేపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*
దేవి నవరాత్రుల సందర్భంగా కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో గురువారం కుంకుమ పూజను మహిళలు, భక్తులు, గ్రామస్తులు సాంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంతోపాటు కోలాహలం నెలకొంది. ఆధ్యాత్మిక జీవనం మానవాళి అభివృద్ధికి తొలిమెట్టు అని సర్పంచ్ గుంపెనపల్లి అనంతరాములు అన్నారు. ఈ పూజ కార్యక్రమంలో సర్పంచ్ అనంతరాములు తోపాటు గ్రామ పెద్దలు ఈసం రామూర్తి, అరెం రామూర్తి, ఆరెం వెంకటేష్, గలిగ రాంబాబు, గుంపెనపల్లి జంగం, చింత చుక్కయ్య, చింత రామనర్సయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

**ఎన్నికల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

**మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులకు పీవో, ఏపీవోల విధులపై శిక్షణ**





**ఖమ్మం,అక్టోబర్ 19, ప్రభాతవార్త :**

అధికారులు ఎన్నికల విధులు పట్ల పూర్తి అవగాహన కలిగి, సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అదికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మధిర, పాలేరు నియోజకవర్గాల మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులకు పీవో, ఏపీవోల విధులపై చేపట్టిన శిక్షణ, అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పీవో, ఏపీవోలు పోలింగ్, పోలింగ్ యంత్రాల సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అదికారుల దృష్టికి తీసుకువెళ్ళాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదురైనప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు 1,2,3లు ఎన్నికల సందర్భంలో ఏప విధులు నిర్వర్తించాలో మార్గదర్శకాల మేరకు నడుచుకోవాలన్నారు. మాక్ పోల్ పూర్తి అయ్యాక తప్పనిసరిగా క్లీయర్ చేయాలన్నారు. బూత్ ఆక్రమణ, అవాంచనీయ సంఘటనలు జరగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించాలి, క్యూ నిర్వహణ ఏలా చేయాలి, ఓటర్ల గుర్తింపు ఏ విధంగా చేపట్టాలి, ఓటింగ్ తర్వాత క్లోజ్ బటన్, ఓటింగ్ యంత్రాల సీలింగ్, ఎన్నికల పత్రాల సీలింగ్, చట్టబద్ధమైన ఫారాలు పూరింపులపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేసిన పీవో హ్యాండ్ బుక్, పూర్తిగా చదివి, ఏ సమయంలో ఏంచేయాలో తూచ తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రెయినర్లు శ్రీరామ్, మదన్‌గోపాల్‌లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ అధికారుల విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించారు. ఓటింగ్ యంత్రాలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్ డి మధుసూదన్ నాయక్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, నియోజకవర్గస్థాయి మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు బాధ్యతగా పనిచేయాలి : ఎస్పీ





**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**

రాబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీసు అధికారులంతా బాధ్యతగా పనిచేయాలని ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. గురువారం ఎస్పీ కార్యాలయం సమావేశ మందిరంలో ఆయన పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఓటర్లను నగదు, మద్యం, ఇతర వస్తువులతో ప్రలోభపెట్టే వారిపై ఎన్నికల నియమావళి ఉల్లంఘన కింద కేఉసులు నమోదు చేసి చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 21 నుంచి 30వ తేదీ వరకు ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఏఎస్పీ సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, సైబర్ క్రైం డీఎస్పీ కృష్ణయ్య, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి 200 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరిక

**-ఈ ఎన్నికలలో హ్యాట్రిక్ విజయం ఖాయం**

**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండలంలోని సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ, నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం గ్రామపంచాయతీలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సూమరు 200 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి, గ్రామాల అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా మరోసారి ఆశీర్వదించండి గ్రామాలను మరింత అభివృద్ధి చేసి చూపెడతానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడం సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్నా 6 గ్యారెంటీలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఎందుకు అమలు చేయడం లేదో నియోజకవర్గ ప్రజలు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎలా అమలు జరుగుతున్నాయో ఒకసారి చూడండి అని, ఎన్నికల లబ్ధి కోసం ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నాయకులను నమ్మకండి అంటూ పిలుపునిచ్చారు. ఎన్నికలవేళ గ్రామాల్లోకి మోసగాళ్లు వస్తున్నారని, వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తుందని అన్నారు. మరోసారి గెలపిస్తే మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రకారం రూ.400కి గ్యాస్ సిలిండర్, తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం, ఫించన్ రూ.5000, రైతు బంధు 16 వేలు, పెరుగుతున్నదని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ధాన్యలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన లక్ష్మీతాయారమ్మవారు

**-సామూహిక కుంకుమ పూజలు నిర్వహించిన మహిళా భక్తులు**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవ ప్రయుక్త విజయదశమి శ్రీరామాయణ పారాయణ మహోత్సవాలు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ శరన్నవరాత్రి మహోత్సవాల్లో దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ సన్నిధిలో అమ్మవారు అష్టలక్ష్మి అవతారాలలో భక్తులకు దర్శనమిస్తారు. కాగా గురువారం ఐదవరోజు అమ్మవారు ధాన్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు సోమవారం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు శ్రీలక్ష్మి అమ్మవారి సన్నిధిలో అభిషేకం, ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు దేవస్థాన ఆవరణంలోని చిత్రకూటమండపంలో సామూహిక శ్రీరామాయణ పారాయణము, మధ్యాహ్నం 3.30 గంటల నుండి 5 గంటల వరకు శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన, సాయంత్రం 5.30 గంటల నుండి 7 గంటల వరకు విశేష దర్బారు సేవ, నివేదన మహామంత్రపుష్పము ప్రసాద గోష్టి, 7 గంటల నుండి 8.30 గంటల వరకు చిత్రకూట మండపంలో శ్రీరామయాణ ప్రవచనము నిర్వహించారు. రాత్రి 7.30 గంటల నుండి 8.30 గంటల వరకు శ్రీ స్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మనోహరంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగి ంది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ఉత్తమ పోలీసు స్టేషన్‌గా భద్రాచలం పోలీసుస్టేషన్

**-జిల్లా ఎస్పీ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్న సీఐ నాగరాజురెడ్డి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**





భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన భద్రాచలం స్టేషన్ హౌస్ అధికారి నాగరాజురెడ్డికి జిల్లా ఎస్పీ డా.వినీత్ .జీ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అదేవిధంగా జిల్లాలో ట్రాఫిక్ ఈ చలాన్ రియలైజేషన్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన భద్రాచలం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఎస్సై యం.శ్రీనివాస్‌కు కూడా జిల్లా ఎస్పీ ప్రశంసాపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ వినీత్, ఏఎస్పీ పారితోష్ పంకజ్‌లు సీఐ నాగరాజురెడ్డి, ఎస్సై శ్రీనివాస్‌లను అభినందించారు.